


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం బాపట్ల

శుక్రవారం 22 ఆగస్టు 2025 పేజీలు 8






## 25న ఒడా ఛైర్మన్‌గా షేక్ రియాజ్ ప్రమాణ స్వీకారం

### మంగళగిరిలో పార్టీ అధినేత పవన్‌కల్యాణ్‌తో భేటీ

### ప్రమాణ స్వీకారానికి రావాలని కోరిన షేక్ రియాజ్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ (ఒడా) ఛైర్మన్‌గా ఈనెల 25న ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ క్రమంలో గురువారం మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. పలు విషయాలు మాట్లాడిన అనంతరం ప్రమాణ స్వీకారానికి రావాలని పవన్‌కల్యాణ్‌ను కోరారు.



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో భాగంగా గురువారం ఎయిర్‌పోర్ట్‌లో మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికిన ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఇతర పార్లమెంట్ సభ్యులు

## రైతుల కళ్ళల్లో ఆనందం సీఎం చంద్రబాబు ధ్యేయం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రైతులు కళ్లల్లో ఆనందం చూడటమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు ధ్యేయమని దరిశి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. రైతుల అభివృద్ధికి అభ్యున్నతికి పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని పేర్కొన్నారు. ముండ్లమూరు మండలం ఉల్లగల్లు గ్రామంలో గురువారం గొట్టిపాటి లక్ష్మీ పొలాల్లోకి వెళ్లి రైతులతో కలిసి వరినాట్లు వేసి ముచ్చటించారు. వ్యవసాయ సీజన్ ప్రారంభంలోనే వర్షాలు రాకతో డ్యాములు నిండాయని తెలిపారు. తూర్పువీరాయపాలెంలో రైతులకు చేదోడు వాదోడుగా ఉండేందుకు అన్నదాత సుఖీభవ నిధులను విడుదల చేశారని, మీకు అన్నదాత నిధులు వచ్చాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతుల

మిగతా 8లో

**రైతుల అభ్యున్నతి కోసం పని చేస్తా**

**మహిళా రైతులతో కలసి నాట్లేసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి**

## టిడిపితోనే దర్శి అభివృద్ధి

### డిగ్రీ కళాశాల నిర్మాణానికి సీఎం అంగీకారం: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



8 లో...

## చవితి ఉత్సవాల్లో నిబంధనలు పాటించాలి

### ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచన

### జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ వెల్లడి

ఒంగోలు, మేజర్‌న్యూస్: వినాయక చవితి ఉత్సవాలు శాంతియుతంగా, నియమ నిబంధనలకు లోబడి, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ కోరారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా విగ్రహాల ఏర్పాటుకు ఆన్‌లైన్ ద్వారా తప్పనిసరిగా అనుమతి పొందాలని సూచించారు. గురువారం ప్రకటన ద్వారా పలు నిబంధనలు, సూచనలు చేశారు. ఈనెల 27 నుంచి ప్రారంభమయ్యే





వినాయక చవితి వేడుకలలో భాగంగా పందిళ్లు, మండపాలు ఏర్పాటు చేయాలనుకునే వారు తప్పనిసరిగా పోలీసుల నుంచి అనుమతి తీసుకోవాలన్నారు. వినాయక మండపం ఏర్పాటు, ప్రజల కోసం పోలీస్ శాఖ ప్రత్యేకంగా సింగిల్ విండో సిస్టం ద్వారా గణేష్ ఉత్సవాలకు అనుమతులను పొందే విధానం ganeshutsav.net అనే వెబ్‌సైట్‌లో కమిటి సభ్యుల వివరాలు, మండపం ఏర్పాటు

వినాయకచవితి వేడుకల నేపథ్యంలో, భక్తులు పాటించాల్సిన నియమ నిబంధనలు, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై ఎస్పీ సూచనలు తెలిపారు. ప్రదేశం, ఏ పోలీసు స్టేషన్ పరిధిలోకి వస్తుందనే వివరాలను ఆన్‌లైన్‌లో దరఖాస్తు సంబంధిత పోలీసు స్టేషన్ ఎస్.హెచ్.ఓకి సమర్పించనున్నట్లు తెలియజేశారు.

## నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు: కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: డిపార్ట్మెంట్ తరఫున చేయవల్సిన కనీస విధుల నిర్వహణలోనూ నిర్లక్ష్యంగా ఉండే వారికి ఉద్యోగం ఎందుకు పద్ధతి మార్చుకోకపోతే టెర్మినేట్ చేస్తాను' అని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా హెచ్చరించారు. ఐసిడిఎస్ అధికారులతో గురువారం తన క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. డిపార్ట్మెంట్ తరఫున అందిస్తున్న సేవలు, సిబ్బంది, ఖాళీలు, ఎంతమంది చిన్నారులు అంగన్వాడీ కేంద్రాల్లో పేర్లు నమోదు చేయించుకున్నారు. వాటిని నిర్వహిస్తున్న భవనాలు తదితర వివరాలపై కలెక్టర్ చర్చించారు. ఐసిడిఎస్ పిడి సువర్ణ వివరాలను కలెక్టరుకు వివరించారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలో 12 రకాల రిజిస్టర్లు ఉంటాయని, పిల్లల హాజరు, ఎత్తు, బరువు, గర్భిణులకు, బాలింతలకు పోషకాహారం పంపిణీ, వాక్సినేషన్, సెక్టార్ మీటింగ్స్ నిర్వహణ తదితర వివరాలను ఆ రికార్డులలో నమోదు చేస్తారని చెప్పారు. ప్రత్యేకంగా ప్రభుత్వం రూపొందించిన మొబైల్ యాప్‌లలోనూ వీటిని పొందుపరచాల్సి ఉంటుందన్నారు. అప్పటికీ అంగన్వాడి కేంద్రాల్లోని సిబ్బంది పనితీరులో మార్పు రాకపోతే నిబంధనల ప్రకారం నోటీసులు ఇచ్చి విధుల్లో నుంచి తొలగిస్తానని చెప్పారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పనిచేసే వివిధ విభాగాలను సమన్వయపరుస్తూ పరిస్థితిని సరిచేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో ఏమైనా సమస్యలు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని పిడిని ఆదేశించారు. ఈ సమావేశంలో డిసిపిఓ దినేష్ కుమార్, సిడిపివోలు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం
BAPATLA బాపట్ల

## గణేష్ మండపాలు ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి :ఎస్సై



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రజలు వినాయక చవితి పండుగను పురస్కరించుకొని గ్రామంలో వినాయక విగ్రహాలు పెట్టి మండపాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శాంతియుతంగా అందరి సహకారంతో జరగాలని చందోలు ఎస్సై శివకుమార్ కోరారు. గురువారం చందోల్ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన పత్రిక సమావేశంలో ఎస్సై శివకుమార్ మాట్లాడుతూ గణేష్ మండపాలు ఏర్పాటు చేసుకునేవారు ముందుగా పోలీస్ శాఖ, రెవిన్యూ శాఖ, విద్యుత్ శాఖ అధికారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి.



## చందోలు స్మశానం చెత్తమయం

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని ఛందోలు గ్రామంలో ఎన్నో ప్రభుత్వ స్థలాలు ఉన్న కనీసం అక్రమ చేసిన వారికి వాటిని ధారాదత్తం చేస్తున్న అధికారులు అనేది గ్రామంలో తీవ్ర చర్చ గా మారింది. 10000 జనాభా ఉన్న గ్రామంలో చెత్త ఎక్కడ వేయాలి. అసలు స్మశాన వాటికలు అంటే ఏమిటి, సనాతన ధర్మములు కోసం చివరి క్షణాల్లో ప్రాణం పోయిన తరువాత మనిషిని కడతేర్చే ప్రదేశం. ఇక్కడ అనేక పూజలు అనగా క్రతువులు కూడ ఉంటాయి. ఇలాంటి ప్రదేశం లో చెత్త వేయటం తో ప్రజల మనోభావాలు దెబ్బతింటున్నాయి. అంతే కాకుండా100 మీటర్ల దూరంలో జాన నివాసాలు కూడా ఉన్నాయి. ప్రస్తుతం ఇలాంటి చెత్త వేయటం తో రోగాల బారిన పడటానికి అతి దగ్గరగా పరిస్థితి నెలకొంది అనేది ప్రజల ఆవేదన. అసలు ఆక్రమణ చేసిన ప్రదేశం ను అధికారులు తీసుకొని ప్రజా వాసాలకు దూరంగా చెత్త వేస్తే ప్రజలకు రోగాల బారినపడే పరిస్థితి ఉండదు కదా అనేది పిల్లవాడి దగ్గరనుండి వచ్చే మాట. ఇప్పటికైనా ప్రజల, మతాల మనోభావాలు దెబ్బతీయకుండా స్మశానం లో చెత్త తొలగించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలి అని గ్రామస్తుల విజ్ఞప్తి చేశారు.




## గ్రామాలు అభివృద్ధి చేయాలంటే మంత్రి అనగానికే సాధ్యం

**- మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకట్ యాదవ్**

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: తీర ప్రాంత గ్రామాలు అభివృద్ధి చెందా లంటే అది ఒక్క కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకే సాధ్యమని కూచినపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఓగిబో యిన వెంకట్ యాదవ్ అన్నారు. గురువారం మండలంలోని పల్లపట్ల గ్రామ ంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వారి సోదరులు శివప్రసాద్ సహకారంతో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో రూ 30 లక్షల వ్యయంతో గ్రామంలో సిసి రోడ్లకు వెంకట్ యాదవ్ శంకుస్థాపన చే శారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఓగిబోయిన వెంకట రమణారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఊగిబోయిన రామకృష్ణ, మాజీ ఎంపీ టీసీ వెంకట సుబ్బారావు, పట్టపు వీర రాఘవయ్య, మంచాల గోవింద్, ఓగి బోయిన సాం బయ్య, పట్టపు చిరంజీవి, పట్టపు అర్జున్, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి




నగరం, మేజర్‌న్యూస్: గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విగ్రహాలు ప్రతిష్టించుట, శోభాయాత్రలు నిర్వహించేందుకు పోలీసు వారి అనుమతి తప్పనిసరిగా తీసికోవాలని ఎస్ఐ బి. భార్గవ్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడు తూ భక్తిభావంతో, శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకునేందుకు పోలీసులకు సహకరించాలని కోరారు. గణేష్ ఉత్సవాలు నిర్వహించేవారు హెచ్‌టిటిపి ఎస్:// జిఎఎన్ఇఎస్‌హెచ్ యుటిఎస్ఏవి.ఎన్ఈటి నందు ఆన్‌లైన్‌లో నమోదు చేసికొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అవరోధం కలుగకుండా, వివాదాస్పద స్థలాల్లోను, శాంతి భద్రతలకు విఘాతం కలిగకుండా తగు జాగ్రత్తలు తీసికోవాలని, అనుమతి లేకుండా విగ్రహాలు ప్రతిష్టిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# సిఎస్ దృష్టికి స్వర్ణాంధ్ర కార్యక్రమం వివరాలు

**సూర్య ప్రతినిధి బాపట్ల**






స్వర్ణాంధ్ర కార్యక్రమాలపై కే పి ఐ సి 95% వివరాలను వెబ్ సైట్ లో పొందుపరిచామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఏపీ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ విజయానంద్ దృష్టి కి తీసుకు వెళ్లారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై రాష్ట్ర రాజధాని అమ రావతి నుంచి గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. స్వర్ణాంధ్ర, జల శక్తి మిషన్, స్వామిత్వ, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర, ప్రభుత్వ సేవలు- ప్రజాభిప్రాయంపై సి ఎస్ సమీక్షించారు. స్వర్ణాంధ్ర కార్యక్రమాలపై స్పష్టమైన నివేదికలను పంపామని కలెక్టర్ వివరిం చారు. క్షేత్రస్థాయిలోని అం శాలపై ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షిస్తున్నా మన్నారు. ఎక్కడ సమస్యలు ఉత్పన్నం గాకుండా పర్యవేక్షిస్తున్నామన్నారు. స్వామిత్వ సర్వే గ్రామాల్లో జరుగుతుందన్నారు. గ్రామ కంఠం ఆధారంగా సర్వే పక్కాగా జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నా మన్నారు. వర్షాకా లంలో సీజనల్ వ్యాధులు రాకు ండా ముందస్తుగా అన్ని చర్యలు చేపట్టామ న్నారు. జిల్లా నుంచి కలెక్టర్ తో పాటు ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, లబ్ధిదా రులకు ఇబ్బంది కరమైన యఫ్.ఆర్.ఎస్ యాప్ ను రద్దు చేయాలని కోరుతూ దేశా వ్యాప్తంగా నిరసన దినం పాటిస్తున్నదని, అంగన్వాడీ సెంటర్ నిర్వహణ కు ఇచ్చిన 2 జి ఫోన్లు పని చేయడం లేదని,బి.అగస్టీన్ తెలిపారు. లబ్ధిదారుల ఫొటో క్యాప్చర్,ఓటీపీ, యఫ్.ఆర్.ఎస్ ద్వారా నే సరుకులు ఇవ్వాలని పెట్టిన నిబంధన అమలు కు అంగన్వాడీ లు గంటలు,గంటలు సమయం పడుతుందని, పైగా సరుకులు అన్నీ ఒక్కసారి గా రావడం లేదుని నెట్ సిగ్నల్ లేక, సర్వర్లు పని చేయక పోవడం వల్ల లబ్ధిదారుల ఇబ్బంది పడుతు న్నా రని, యాప్ లు అన్ని కలిపి ఓకే యాప్ మార్పు చేయాలని,ప్రభుత్వం, యూనియన్ల తో జాయి ంట్ మీటింగ్ ఏర్పాటు చేయాలని,వెంటనే 5 జి నెట్ తో ట్యాబులు ఇవ్వాలని,అంగన్వాడీ లకు వేతనాలు పెంచాలని,గ్రాట్యూటి జి.ఓ లో మార్పులు చేయాలని, అంగన్వాడీ లకు ప్రభు త్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమం లో. అంగ న్వాడీ యూనియన్ ప్రాజెక్ట్ లీడర్ బసవమ్మ, నాయకులు ఎం.పద్మావతి, అన్నపూర్ణ, జి.అమ ల,సునీత,ఎం. భార్గవి.తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను సన్మానించిన టిడిపి నాయకులు



ముండ్లమూరి, మేజర్‌న్యూస్: మండల తహసిల్దార్ ను. మండల టిడిపి నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. మండల తహసీల్దార్ లక్ష్మీనారాయణ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ తహసీల్దార్ అవార్డున అందుకు న్నారు. అందులో భాగంగా టిడిపి నాయకులు బేతపూడి రామారావు, సోమేపల్లి సుబ్బారావు, బోడపాటి చిన్న వెంకటరావు కుమ్మెత పేరారెడ్డి రెడ్డి, మాలపాటి వెంకట్రావు తాసిల్దార్ ను పూల మాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తో పాటు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు అపరాలు సాగు చేసుకోవాలి



అద్దంకి, మేజర్‌న్యూస్: పొగాకుకు ప్రత్యామ్నాయంగా రైతులు అపరాలు సాగు చేసుకోవాలని ఆత్మ డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయనిర్మల సూచించారు.'ఆత్మ' ప్రకాశం జిల్లా సౌజన్యం తో కొంగపాడు గ్రామంలో వివిధ పంటల లో సమగ్ర యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం లో ఆమె మాట్లాడుతూ పొగాకు కు ప్రత్యామ్నాయం గా అపరాలు మరియు మొక్కజొన్న,జొన్న పంటలు సాగు చేయాలని సూచించారు. కార్యక్రమం లో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ మురళీధర్ నాయక్ మాట్లాడుతూ మినుము,కంది,పెసర మరియు శనగ పంటల సాగు ,ఎరువుల యాజ మాన్యం,నీటి యాజమాన్యం మరియు సస్య రక్షణ చర్యలు గురించి తెలియజేశారు. ఏరు వాక కేంద్రం శాస్త్రవేత్త ఎం.ఉష మాట్లాడు తూ అపరాల పంటలలో విత్తనశుద్ధి తప్పని సరిగా చేసుకోవాలని రసం పీల్చు పురుగుల నివారణ కొరకు ఇమిడా క్లోప్రిడ్ 5 ఎం.ఎల్ కేజీ విత్తనా నికి కలిపి విత్తన శుద్ధి చేయాలని సూచించారు. కార్యక్రమం లో ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ శేషారావు, అసిస్టెంట్ టెక్నాలజీ మేనేజర్ రామిరెడ్డి,గ్రామ వ్యవసాయ సహాయకులు సాయిబాబు,వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, మణికేశ్వరం సొసైటీ అధ్యక్షుడు నర్రా బ్రహ్మానందం, గుడిపూడి బ్రహ్మయ్య, పంచాయతీ కార్యదర్శి ప్రిస్కిల్ల,మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల గ్రీవెన్స్ సద్వినియోగం చేసుకోండి

సూర్య ప్రతినిధి బాపట్ల: జిల్లాలోని గిరిజనుల సమస్యలను పరిష్కరించుటకు ప్రతినెలా నాలుగో శుక్రవారం నిర్వహించుచున్న గిరిజనుల కోసం గ్రీవెన్స్ నేడు పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఉన్న గిరిజనులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.



## అవార్డు గ్రహీత ఇన్‌ఛార్జి ఆర్ఐ శివరామకృష్ణకు సత్కారం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: గత 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని బాపట్లలో జరిగిన వేడుకల్లో మండలంలో అధికారులకు మరియు గ్రామ ప్రజల కు ఉత్తమ సేవలు అందించిన సందర్భంగా భట్టిప్రోలు మండలంలో తహసిల్దారు కార్యాలయంలో(ఇన్చార్జి ఆర్ ఐ)పని చేస్తున్న వెల్లటూరు గ్రామ రెవెన్యూ అధికారి పి వెంకట శివరామకృష్ణ కు విశిష్ట సేవా పురస్కారాన్ని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి గారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా గురువారం ఏపీ సిపిఎస్ఈఏ జిల్లా ప్రెసిడెంట్ గుర్రం మురళీమోహన్ ఆధ్వర్యంలో అభినందనలు తెలియజేసి సత్క రించారు.మురళీమోహన్ మాట్లాడుతూ ఇలాంటి అవా ర్డులు భవిష్యత్తులో మరెన్నో అందుకోవాలని గ్రామ రెవెన్యూ అధికారిగా ఉత్తమ సేవలు అందించి గ్రామ ప్రజలు, అధికారుల యొక్క మన్ననలు పొందారన్నారు.ఈ కార్యక్ర మంలో మోటూరు వాసుదేవరావు,కాట్రగడ్డ నాగమ ల్లేశ్వం రావు,వెలగపూడి వెంకటే శ్వరరావు,పమిడిముక్కల వెంకట సుబ్బయ్య,పుల్లయ్య,గోగినేని శేఖరం,ప్రసాదు వాకా హరిప్ర సాద్ శివరామకృష్ణ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.



## అటవీ ప్రాంతానికి కొండముచ్చు తరలింపు

రేపల్లె, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఓల్డ్ టౌన్ లో తిరుగుతూ ప్రజలను పశువులను ఇబ్బంది పెడుతూ భయ భ్రాంతులకు గురిచేస్తున్న కొండముచ్చులను మునిసిపల్ అధికారులు గురువారం పట్టించి బోనులలో బంధించి శ్రీశైలం అడవులకు తరలించినట్లు మున్సిపల్ కమిషనర్ కె సాంబశివరావు తెలిపారు. గత కొంతకాలంగా ఈ కొండముచ్చులు ఓల్డ్ టౌన్ లో ఇళ్ల మధ్య, రోడ్ల వెంట తిరుగుతూ ప్రజలపైకి, పశువులపైకి వెళ్లి గాయ పరుస్తూ, ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావాలంటేనే భయపడే విధముగా ఈ కొండముచ్చులు ప్రవర్తించాయి. ఈ సమ స్యను ప్రజలు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కు ఆయన సోదరులు శివప్రసాద్ దృష్టి కి తీసుకెళ్లగా వారి ఆదేశాల మేరకు మునిసిపల్ కమీషనర్ కె. సాంబశివరావు సూచనలతో శానిటరి ఇన్స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు, నెల్లూరు నుండి కొండముచ్చులను పట్టే వారిని పిలిపించి అడవులకు తరలించారు మున్సిపల్ అధికారులకు రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ కు ఆయన సోదరులు శివప్రసాద్ కు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# పంగులూరు సొసైటీ అధ్యక్షుడిగా చిలుకూరి కోటేశ్వరరావు ప్రమాణ స్వీకారం



పంగులూరు, మేజర్‌న్యూస్: సొసైటీ ద్వారా రైతులకు విరివిగా రుణాలు అందించి రైతుల అభివృద్ధికి తోడ్పడాలని కొర్సిపాడు మాజీ జడ్పిటిసి సభ్యులు బాచిన చెంచు ప్రసాదు అన్నారు. మండలంలోని స్థానిక జనకవరం పంగులూరు గ్రామ సొసైటీ కార్యాలయ ఆవరణలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావూరి రమేష్ బాబు అధ్యక్షతన కొర్సిపాడు మాజీ జడ్పిటిసి సభ్యులు బాచిన చెంచు ప్రసాద్ ఆధ్వర్యంలో జనకవరం పంగులూరు సొసైటీ ప్రెసిడెంట్‌గా చిలుకూరు కోటేశ్వరరావు, నెంబర్లు చిలుకూరి రామాంజనేయులు, తల్లపనేని సాంబశివరావు లు గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా కొర్సిపాడు మాజీ జడ్పిటిసి సభ్యులు బాచిన చెంచు ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలుపరిచే అభివృద్ధి కార్యక్రమాలను సొసైటీలో భాగస్వామ్యం చేసేలా సిఫార్సు చేయాలని, అన్ని విధాల ప్రజలకు అన్ని రకాల సేవలు అందించాలన్నారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావూరి రమేష్ మాట్లాడుతూ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండలంలో అనేక రకాల అభివృద్ధి పనులకు ఆరు కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. పంగులూరులో బీసీ కాలనీ సిమెంట్ రోడ్డు కు 30 లక్షలు, చిలుకూరు వారి దేవా దేవాలయానికి 20 లక్షలు, యాదవులకు కమ్యూనిటీ హాల్ కు 20 లక్షలు మంజూరు మంజూరు చేశారని, ఒక్క పంగులూరు గ్రామానికి 75లక్షలు అభివృద్ధి పనులకు అందించారని, మంత్రి స్నేహితులు సన్నిహితులు బంధువులు కంపెనీవారు లక్ష 45వేల రూపాయలతో వికలాంగులకు మూడు మోటార్ సైకిల్ అందించారని, చిరు వ్యాపారులకు 14 తోపుడు బండ్లు, 6 నుండి 10వ తరగతి ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువు కుంటున్న విద్యార్థిని, విద్యార్థులకు 21 లక్షలతో సైకిళ్ళు పంపిణీ జరిగిందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావూరి రమేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుక్క పల్లి పద్మా ఏడుకొండలు, గుర్రం శేఖర్, చింతల సహదేవుడు, బాచిన వీరాంజనేయులు, బాచిన సుబ్బారావు, పంగులూరు రోటరీ క్లబ్ అధ్యక్షుడు బత్తుల వీరనారాయణ, శివాలయం చైర్మన్ జాగర్లమూడి బుచ్చియ్య, మేడ సుబ్బారావు, తాటి సుబ్బారావు, బొర్రెడ్డి ఓబుల్ రెడ్డి పూనాటి రామాంజనేయులు, జాగర్లమూడి సొసైటీ అధ్యక్షులు అల్లమనేని స్వామి, సింగర్, వలపర్ల సుబ్బారావు, పంగులూరు సెక్రటరీ రాంబాబు, జనకవరం పంగులూరు గ్రామసొసైటీ సీఈవో నాగబోయిన లక్ష్మీదేవి పలు గ్రామాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజాసేవలో అప్రమత్తంగా ఉండాలి

### సచివాలయాలను తనిఖీ చేసిన ఎంపిడివో



పామూరు, మేజర్‌న్యూస్: ప్రజాసేవలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సమయపాలనతోనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని ఎంపీడీవో ఎల్.బ్రహ్మయ్య తెలిపారు. గురువారం పట్టణంలోని 3,4 గ్రామ సచివాలయాలను తనిఖీ చేశారు. కేవైసీ, వర్క్ ఫ్రంహెూం, ఎన్‌పీసీఐ సర్వేలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జివి అరవింద, టి.వెలుగొండయ్య పాల్గొన్నారు.

## నల్లగుంట్ల గూడెంలో 'పొలంబడి'




పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని నల్లగుంట్లగూడెంలో వ్యవసాయ శాఖ వారు జిఓపి (గుడ్ అగ్రికల్చర్ ప్రాక్టీసెస్) పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ పాల్గొని కంది పంటలో విత్తనశుద్ధి గురించి రైతులకు ప్రయోగత్మాకంగా చూపించడం జరిగింది.

ఈ పొలం బడి కార్యక్రమం మొత్తం 14 వారాలు కంది పంట పై రైతులకు శిక్షణ, పురుగు మందుల వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు పండించే విధంగా రైతులను తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మాధురి, రైతులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా బల్లికురవ సొసైటీ నూతన అధ్యక్షులుగా గొట్టిపాటి లక్ష్మయ్య

### ప్రమాణ స్వీకార మహెూత్సవం



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని బల్లికురవ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ అధ్యక్షుడిగా గొట్టిపాటి లక్ష్మయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులగా పలువురు నాయకులు హాజరయ్యారు. ముందుగా గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మంచినీటి ట్యాంకు లక్ష్మయ్య ప్రారంభించారు. అనంతరం గ్రామ నాయకులు తదితరులు ఆయన నివాసం నుంచి సొసైటీ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా తీన్మార్ డాన్సులతో భారీ బాణాసంచా కాల్పులతో సొసైటీ కార్యాలయంలో చేరుకుని,ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా నూతన సొసైటీ అధ్యక్షుడు గొట్టిపాటి లక్ష్మయ్య మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సహకార సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు.


ఈ సందర్భంగా లక్ష్మయ్యకు పలువురు నాయకులు పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

## గణేష్ మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి: ఎస్ఐ



పంగులూరు, మేజర్‌న్యూస్: మండల ప్రజలు వినాయకచవితి పండుగను పురస్కరించుకొని గణేష్ మండపాలు ఏర్పాటుచేసుకునేవారు ముందుగా పోలీస్ శాఖ, రెవిన్యూశాఖ, విద్యుత్‌శాఖ అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని జే పంగులూరు ఎస్సై వినోద్ బాబు అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏమైనా అనుమానస్పదంగా మండపంలో వ్యక్తులు వస్తువులు గమనించిన వెంట పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. వినాయక విగ్రహమును ఏర్పాటు చేసుకొనుటకు మండపం కమిటీ మెంబర్స్ పోలీస్ వారి పరిమిషన్ కొరకు పోలీస్ యాప్‌లో నమోదు చేసుకున్నట్లయితే సరైన పత్రాలు ఉన్నట్లయితే అందులోనే పర్మిషన్ కూడా జారీ చేయడం జరుగు తుందని అన్నారు. వినాయక విగ్రహం ఊరే గింపు సమయంలో గానీ మండపాల వద్ద గాని బాణసంచా పేల్చడం చేయరాదు అన్నారు. ప్రజలందరూ పోలీసులు ఇచ్చే ఈ సూచనలు పాటించి గణేష్ పండుగను శాంతియుతంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించు కోవాలని తెలిపారు.

## ఘనంగా అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట వేడుకలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని జరుగుమల్లి పంచాయతీ పరిధిలో పంగులూరి వారి పాలెం గ్రామంలో గ్రామస్తులు సహకారంతో నూతనంగా ఆ గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహం ప్రతిష్ట వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో ఆలయ వద్ద చేరుకొని హెూమాలు పూజా కార్యక్రమాలు చేపట్టారు. దీంతో భక్తులు మొక్కులు చెల్లించారు అధికసంఖ్యలో పలు గ్రామాల నుంచి ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట వద్దకు చేరుకున్నారు. ఈ విగ్రహ ప్రతిష్టకు దామచర్ల పూర్ణచంద్ర ఆలయం వద్దకు చేరుకుని పూజా కార్యక్రమం చేపట్టారు. వీరి వెంట గ్రామ టిడిపి నాయకులు డి.సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## నేడు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఈనెల 22వ తేదీ ఉదయం 11 గంటలకు చీమకుర్తి తాసిల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం జరుగుతుందని, సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావాలని తహసిల్దార్ ఆర్. బ్రహ్మయ్య తెలిపారు. సంతనూతలపాడు ఎస్సీ అసెంబ్లీ నియోజవర్గ పరిధిలోని అసిస్టెంట్ ఎలక్ట్రారల్ రిజిస్ట్రేషన్ అధికారులు మరియు తహసిల్దార్లు, చీమకుర్తి మున్సిపల్ కమిషనర్ పరిధిలోని రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం జరుగుతుందని, ప్రతి నెల ఈఆర్ఓ స్థాయిలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి మరియు సూచనలు మినిట్స్ లో నోట్ చేసి జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్కు సమర్పించడం జరుగుతుందని, కావున 22వ తేదీ జరిగే సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావాలని తహసిల్దార్ ఆర్ బ్రహ్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

## వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి:ఎస్ఐ



బల్లికురవ, మేజర్‌న్యూస్: వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని గురువారం బల్లికురవ ఎస్ఐ వై.నాగరాజు తెలిపారు. విగ్రహాలు పెట్టేవారు కమిటీని ఏర్పాటుచేసి, సభ్యుల పేర్లను తెలియజేయాలని, విగ్రహం ఏర్పాటు నుండి నిమజ్జనం వరకు కమిటీయే బాధ్యత వహించాలని బుధవారం ఆయన సూచించారు. ముందుగా పోలీస్ శాఖ, గ్రామ రెవెన్యూ అధికారుల అనుమతి తీసుకోవాలన్నారు. మండపాలలో డీజే సౌండ్ సిస్టం రాత్రి 10గంటల తర్వాత వినియోగించకూడదన్నారు.

## జిల్లా యోగా పోటీల్లో రజనీ విజయం



పామూరు, మేజర్ న్యూస్: జిల్లా స్థాయి యోగా పోటీల్లో పట్టణ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని వేల్పుల రజనీ ఘన విజయం సాధించింది. కఠినమైన పోటీలో తన ప్రతిభను చాటుకొని రజనీ ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. ఈ విజయంతో రాబోయే సెప్టెంబర్ తొలి వారంలో కోవూరులో జరగనున్న రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో పాల్గొనే అర్హత సాధించింది. రాష్ట్ర స్థాయిలో కూడా రజనీ ప్రతిభ వెలుగొందాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటిరెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ గుత్తి కొండలరావు ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## ద్విచక్రవాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి: ఎస్సై వినోద్‌బాబు



పంగులూరు, మేజర్‌న్యూస్: ద్విచక్ర వాహనదారులంతా తప్పనిసరిగా హెల్మెట్‌ను ధరించాలని, వాహనదారులంతా రోడ్డు భద్రతా నియమాలు పాటించి సుఖమయ ప్రయాణం చేయాలని జె.పంగులూరు ఎస్సై వినోద్ బాబు అన్నారు. మండలంలోని అలవలపాడు అడ్డ రోడ్డులో ఎస్సై వినోద్ బాబు వాహనదారులను తనిఖీ నిర్వహించారు. వాహనదారుల భద్రతా సూచనలు తెలిపారు. హెల్మెట్ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. మద్యపానం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసు కుంటామన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే వారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, వాహనదారులు కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ఫోర్ వీల్, ఆటో డ్రైవర్లు ఎక్కువమంది ప్రయాణికులతో డ్రైవింగ్ చేయరాదని పరిమితి మించి ప్రయాణికుల తో అతివేగముగా ప్రయాణము చేయరా దన్నారు. ఈ కార్యక్రమంలో హైవే సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## రవాణా మంత్రితో షాలెంరాజు

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకం మహిళలకు ఎంతో ప్రయోజనకరంగా ఉందని గ్రేస్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ కైతేపల్లి షాలెం రాజు పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీ శక్తి పథకం వల్ల మహిళలకు జరుగుతున్న ప్రయోజనాల గురించి మంత్రి రాంప్రసాద్ రెడ్డికి వివరించినట్లు డాక్టర్ షాలెం రాజు తెలిపారు. కూటమి ప్రభుత్వం సూపర్ సెక్స్ పథకాలను ప్రజలకు అందిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సూపర్ హిట్ పరిపాలన అందిస్తున్నదని ఆయన తెలియజేశారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మరిన్ని ప్రయోజనాలు జరుగుతాయని షాలెం రాజు వివరించారు.

# రాజకీయాలకతీతంగా అర్హులకు సంక్షేమ పథకాలు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: పదవిని హోదాగా కాకుండా ఒక బాధ్యతగా భావించే సారథి అభివృద్ధికి ఎలా వారధి వేయాలో నిరూపిస్తుందని ప్రజలు నానుడి. ఒక సమస్య తన దృష్టికి వస్తే అది పరిష్కారానికి నోచుకునే వరకు అవిశ్రాంతంగా ఆమె కృషి చేస్తారని ప్రజల నమ్మకం. ఆమె ఎవరో కాదండోయ్ దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి. ఆమె ఎంత పెద్ద స్థాయిలో ఉన్నా ప్రజలకు సేవ చేయాలన్న తపన సింపుల్ సిటీ ఆమె నైజం. డాక్టర్ లక్ష్మి తాత స్వర్గీయ గొట్టిపాటి హనుమంతరావు సంతమాగులూరు సమితి అధ్యక్షునిగా, జిల్లా పరిషత్ చైర్మన్‌గా మార్టూరు ఎమ్మెల్యేగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రిగా చంద్రబాబు క్యాబినెట్‌లో పనిచేశారు. ఆయన అటు ప్రజల మనసుల్లోనూ ఇటు పార్టీ పెద్దల మంచి పేరు తెచ్చుకున్నారు. ఆయన సివిల్ సప్లై మంత్రిగా పనిచేసేటప్పుడు నష్టాల్లో ఉన్న శాఖను లాభాలు బాట పట్టించాడని. ఆయన మరణాంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బహిరంగంగానే ఆయన గురించి చెప్పటం అనేది ఆయన పనితీరుకు నిలువెత్తుని దర్శనం. ఆయన కుమారుడు డాక్టర్ లక్ష్మీ తండ్రి గొట్టిపాటి నరసయ్య మార్టూరు ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు పనిచేశారు. సంతమాగులూరు మార్టూరు యద్దనపూడి బల్లికురవ ముండ్లమూరు మండలాలు మార్టూరు నియోజకవర్గంలో ఉండేవి నరసయ్య హయాంలో చేసిన పలు అభివృద్ధి పనులు సంక్షేమ పథకాల గురించి నేటికీ ఆయా మండలంలోని గ్రామాల్లో ప్రజలు చర్చించుకుంటూనే ఉన్నారు. ఆయన కుమార్తె డాక్టర్ లక్ష్మి దర్శి నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ప్రజాసేవకే అంకితమయ్యారు అనేది బహిరంగ సత్యం. చిన్నపిల్లలను, తనకు ఎంతో ఇష్టమైన వైద్య వృత్తిని వదిలి అటు పుట్టినింటి ఇటు మెట్టినింటి గౌరవాన్ని కాపాడుకుంటూ నియోజకవర్గంలో ఎల్లవేళలా పర్యటిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించే వరకు అవిశ్రాంతంగా పోరాడుతున్నారు. గత పాలకులు గాలికి వదిలేసిన ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్, డిగ్రీ కాలేజ్, టిటిడి కళ్యాణ మండపం,మొగిలి గుండ్ల రిజర్వాయర్ అన్న క్యాంటీన్ మరికొన్ని పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి వాటిని పునర్నిర్మాణం చేపట్టేందుకు డాక్టర్ లక్ష్మీ చర్యలు చేపట్టారు. దొనకొండ కురిచేడు మండలాల్లో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పలు పథకాలను తెరమీదకి తీసుకొచ్చారు. నిత్యం ప్రతిరోజు ప్రజలతో ప్రజలతో ప్రజల మధ్య ఉంటూ సమస్యలు తెలుసుకుని పరిష్కరించడంలో డాక్టర్ లక్ష్మి సఫలీకృతులయ్యారని పలువురు అంటున్నారు. ఎంత ఎదిగినా వదిగి ఉండమనే నానుడి డాక్టర్ లక్ష్మి లో కనపడుతుంది. సింపుల్ సిటీ గా ఉంటూ ప్రజలతో మమేకమై సమస్యలు తీసుకొని పరిష్కార బాట చూపుతున్నారని ప్రజలు అంటున్నారు. ఆమె పినతండ్రి గొట్టిపాటి రవికుమార్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రిగా ప్రస్తుతం పని చేస్తున్నారు. డాక్టర్ లక్ష్మి అందు ఆర్భాటాలు అనేవి లేకుండా ప్రజలతో ప్రజల మధ్య వుంటున్నారు. మండలంలోని వేంపాడు క్రాస్ రోడ్డు లోనే ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద సోడా బండి వద్ద మహిళలతో సోడా తాగి సమస్యలు తెలుసుకున్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు ఎమ్మెల్యే సతీమణి కందుల వసంతలక్ష్మి

తర్లుపాడు, మేజర్‌న్యూస్: ప్రజల ఆరోగ్య భద్రతేదేశఅభివృద్ధికి పునాదిఅనిమార్కాపురంశాసనసభ్యులు కందుల. నారాయణరెడ్డి సతీమణి కందుల వసంతలక్ష్మి పేర్కొన్నారు. తర్లుపాడు మండలంలో సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనారోగ్య సమస్యలతో తల్లడిల్లుతూ వైద్యానికి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాల పిటిషన్లపై సీఎం సహాయనిధి నుంచి మొత్తం 4గురికిఆర్థికసాయం మంజూరైంది. సంవత్సరకాలం కూటమి ప్రభుత్వ కాలం లోనే తన నియోజకవర్గంలోని బాధితులకు సహాయం అందించడంలో తన భర్త కందుల నారాయణరెడ్డి ఎంతో కృషి చేశారని వివరించారు. తర్లుపాడు మండలకేంద్రానికి చెందినమేకల. చంద్రమౌళీశ్వరరావుకు రూ. 2,98, 332, లు,ఏరదేశి. హేమలతకిరూ. 44,729 లు, తాడివారిపల్లి గ్రామానికి చెందిన నల్లబోతుల. సంజీవయ్య కు,49, 665రూపాయల,తుమ్మలచెరువు గ్రామానికి చెందిన షేక్. బాబు కు 52,205 ల చెక్కులు సహాయం అందజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఉడుముల చిన్నప్ప రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఈర్ల. వెంకటయ్య, కాలంగి శ్రీనివాసులు, గ్రామ పార్టీ అధ్యక్షులు గౌతకట్ల సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి ఈర్ల. పెద్ద కాశయ్య, నంబూల. లక్ష్మయ్య, మాజీఎంపీటీసీ పుచ్చు నూతల గోపీనాథ్ చౌదరి,కందులచిట్టిబాబు, మేకల వెంకట్, పాఠశాల చైర్మన్ వెన్న.రాజారాంరెడ్డి, బూత్ ఇన్చార్జిలు కాసింవలి, వెన్నవెంకటరెడ్డి,వెంకటరెడ్డి( బల రాం),రామిరెడ్డి, , ,బెనర్జీ, టిడిపి నాయకులు, కార్యకర్తలు స్థానికప్రజలుకూడా పెద్దసంఖ్యలో హాజరై సీఎం సహాయ నిధి సాయాన్ని పొందిన బాధితులకు అభినందనలు తెలిపారు.



## అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి



అద్దంకి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని స్త్రీ శిశు సంక్షేమ శాఖామంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. అంగన్వాడీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు గద్దం అనంతలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం మంత్రిని కలిశారు. రాష్ట్రంలో అంగన్వాడీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కూటమి ప్రభుత్వం ఏర్పాడ్డాక వేతనంతో కూడిన మెడికల్ సెలవులు మంజూరు, పెన్షన్ విధుల నుంచి విముక్తి, సెప్టెంబరు నుంచి సన్నబియ్యం, ఇండక్షన్ స్టవ్ల కారణంగా విద్యుత్తు బిలులు రూ. 500లకు పెంపు, వంటి అనేక సమస్యలను పరిష్కరిస్తూ ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు ఇచ్చినట్లు మంత్రి వెల్లడించారు. మిగిలిన న్యాయబద్ధమైన సమస్యలను త్వరలోనే పరిష్కరించనున్నట్లు మంత్రి హామీ ఇచ్చినట్లు అనంతలక్ష్మి తెలిపారు. ఆమె వెంట ప్రధాన కార్యదర్శి కొల్లి లక్ష్మీనరసమ్మ, కోశాధికారి కొడాలి హేమలత ఉన్నారు.

## వరద పరివాహక ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండలంలోని తిప్పలకట్ట గ్రామంలో వరద పరివాహక ప్రాంతాలను రైతులతో కలిసి బుధవారం మాజీమంత్రి, వేమూరు శాసనసభ్యులు నక్క ఆనంద్ బాబు పరిశీలించారు. వరదలు వచ్చిన ప్రతిసారి కృష్ణానది ఒడ్డు కోతకి గురవుతూ ఉండటంతో రైతుల పొలాలు నదిలో కలిసిపోతున్నాయని రైతుల ఆవేదన వ్యక్తం చేయడంతో

కోతకి గురవుతున్న పంట పొలాలను రైతులతో కలిసి పరిశీలించారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి రైతులకి పరిష్కారం కల్పిస్తామని భరోసా ఇచ్చారు

ఆర్ సి అధికారులతో మాట్లాడి రైతులకు శాశ్వత పరిష్కారం కల్పిస్తామన్నారు. వచ్చే వేసవికాలం నాటికి ఎస్టిమేషన్స్ రెడీ చేసి పనులు ప్రారంభిస్తామన్నారు .పొలాలు విరిగి నదిలో పడకుండా కొంతమేర నష్టాన్ని తగ్గించడానికి గ్రాయిన్స్ నిర్మించి రైతులును ఆదుకుంటామన్నారు. ఆయన వెంట కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనర్ మురళీకృష్ణ, ఎలవర్తి కోటేశ్వరరావు, కూటమి నాయకులు తదితరులు ఉన్నారు.

## చంద్రన్న పాలనలో రైతేరాజు: గొట్టిపాటి లక్ష్మి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రైతులు కలలో ఆనందం చూడటమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ధ్యేయమని రైతుల అభివృద్ధికి అభ్యున్నతికి పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందని దరిశి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ముండ్లమూరు మండలంలోని ఉల్లగల్లు గ్రామంలో గురువారం దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పొలాలలోకి వెళ్లి రైతులతో కలిసి వరినాట్లు వేసి వారితో మాట మంచి మాట్లాడారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైంది వర్షాలు తగినంతగా కురిశాయి డ్యాములు నిండాయి కూటమి పాలనలో మంచి చేయాలన్న సంకల్పం ఉన్న నేతలు కు తోడు వరును దేవుడు కూడా కరుణ చూపించి రైతులకు మేలు చేసే విధంగా ఈ ఏడాది కలిసి వచ్చిందని, రైతుల సంక్షేమం కోసం మన ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు తూర్పు వీరాయ పాలెంలో రైతులకు చేదోడు వాదోడుగా ఉండేందుకు అన్నదాత సుఖీభవ నిధులను విడుదల చేశారు మీకు అన్నదాత నిధులు వచ్చాయా అని రైతులను డాక్టర్ లక్ష్మి అడిగి తెలుసుకున్నారు. రైతుల ఎంతో సంతోషంగా వచ్చాయమ్మ అని చిరునవ్వుతో చెప్పడం నాలో నాకే ఎంతో ఆనందాన్ని కలిగించిందని డాక్టర్ లక్ష్మి అన్నారు. మీరు పొలం కౌలుకు వేస్తున్నారా... సొంతగా చేసుకుంటున్నారా కూలీలకు ఉపాధి హామీ అందుతుందా ఇలా ప్రభుత్వ పథకాలపై రైతులను అడిగి అన్ని వివరాలు తెలుసుకున్నారు. మన కూటమీ ప్రభుత్వంలో ప్రజల సంతోషం చూస్తున్నామని ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి వివరించారు.

## సింగిల్ విండో విధానంతో వినాయక ఉత్సవాలకు అనుమతులు: ఎస్పీ



సూర్య ప్రతినిధి బాపట్ల: పబ్లిక్ ప్రదేశాలలో మండపాలు/పందిళ్లు ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలు ప్రతిష్ఠించుకునే వారు సులభంగా అనుమతులు పొందేందుకు సింగిల్ విండో విధానాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రవేశపెట్టిందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు https://ganeshutsav.net అనే వెబ్‌సైట్‌ను పోలీస్ శాఖ ప్రారంభించిందని పేర్కొన్నారు. మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా ఈ వెబ్‌సైట్ ద్వారా సింగిల్ విండో విధానంలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని అనుమతులు పొందాలని సూచించారు. అనుమతులు పొందేందుకు ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. దరఖాస్తుదారుడు పోలీస్ స్టేషన్లు లేదా కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. సంబంధిత పోలీస్ అధికారి స్వయంగా పందిరి/మండప స్థలాన్ని తనిఖీ చేస్తారన్నారు. నిబంధనల ప్రకారం ఉంటే క్యూఆర్ కోడ్ తో కూడిన నిరభ్యంతర పత్రాన్ని జారీ చేస్తారని ఎస్పీ తెలి పారు. వినాయక ఉత్సవాలను శాంతియుతంగా, భద్రతా పరమైన నియమ నిబంధనలు పాటిస్తూ జరుపుకోవాలన్నారు.

## నేడు భైరవకోనలో వరలక్ష్మివ్రతాలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: శ్రావణ మాసం శుక్రవారం సందర్భంగా ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో నేడు సామూహిక వరలక్ష్మివ్రతాలు నిర్వహించనున్నట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి డి.వంశీకృష్ణారెడ్డి తెలిపారు. ఈసందర్భంగా శుక్రవారం ఉదయం 10గంటలకు దేవస్థానం ఆవరణలో పవిత్రమైన శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా ముందుగా అర్చకుల అధ్వర్యంలో త్రిముఖదుర్గ భర్గులేశ్వరస్వామి కాలభైరవేశ్వరస్వామి నగరేశ్వరస్వామి ఇతర శివలింగాలకు పంచామృత అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించి అనంతరం వరల క్ష్మివ్రత పూజలు నిర్వహి ంచనున్నట్లు భక్తులు మహిళలు అధికసం ఖ్యలో పాల్గొని వరలక్ష్మివ్రత పూజల్లో పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందాలని వరల క్ష్మివ్రత పూజల్లో పాల్గొనువారికి దేవస్థానం వారు పూజా సామాగ్రి ఏర్పాటు చేయునున్నట్లు ఇఓ వంశీకృష్ణారెడ్డి తెలిపారు.

సూర్య
www.suryaa.com



# ఎస్సీ హాస్టలులో వసతులు మెరుగుపరచాలి: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



దర్శి, మేజర్‌న్యూస్: స్థానిక ఎల్‌పి రోడ్ లోని ఎస్సీ బాలికల హాస్టల ను గురువారం దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పరిశీలించారు. ఈ సందర్భంగా అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్లు, డ్రైనేజీ, ఫ్లోరింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రారంభించిన ఈపనుల పురోగతి లేకుండా ఎందుకు నిలిచిపోయాయని సంబంధిత కాంట్రాక్టర్లను వివరణ కోరారు. ఎస్సీ బాలికల పాఠశాలలో బాలికలు ఉంటున్న వసతి గదులను, టైలెట్స్, వంటశాలను స్వయంగా పరిశీలించి వసుతులను మెరుగుపరచాలని ఆమె కోరారు. అక్కడ ఉన్న వాచ్మేన్ ని అడిగి వివరాలు సేకరించగ హాస్టల్లో వార్డెన్ లేకపోవడంపై ఆమె కొంత అసహనం వ్యక్తం చేశారు. ఎస్సీ బాలికల పాఠశాల స్థితిగతులపై జిల్లా కలెక్టర్ అన్సారియాకి వివరిస్తానని ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు డోలా బాల వీరాంజనేయ స్వామి చెబుతూ ఉంటారు మన కూటమీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్‌లో వసతులను మెరుగుపరచడం, విద్యార్థుల్లో ఉత్తీర్ణతశాతం పెంచే లక్ష్యంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా మనం తీర్చిదిద్దడమే మన ప్రభుత్వ లక్ష్యమని ఆమె వివరించారు. మన కూటమి ప్రభుత్వంలో ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు విద్యాభివృద్ధికి చేస్తున్న కృషి మనం చూస్తున్నాం. అదే స్ఫూర్తితో విద్యాభివృద్ధికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా మంచి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి – సుబ్బారావు, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్నా, టిడిపి నాయకులు సానే సుబ్బయ్య, వాసు, జూపల్లి కోటేశ్వరరావు, శ్రీనాథ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి

## జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యాలయాలు, హాస్టళ్ళలో ఉంటున్న విద్యార్థులకు మంచి విద్య, భోజనం, వసతితో పాటు వారి ఆరోగ్యంపైనా మరింత దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. గురువారం వివిధ సంక్షేమ శాఖల ఉన్నతాధికారులతో తన క్యాంపు కార్యాలయంలో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రెసిడెన్షియల్ విద్యాలయాలతో పాటు హాస్టళ్లలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు, ఖాళీలు, మౌలిక సదుపాయాలు, సొంత, అద్దెభవనాలు, వాటిని ఉన్నతాధికారులు తనిఖీ చేస్తున్న తీరు, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న విధానం, ఆహార నాణ్యత, మెనూ అమలు, సమస్యలు, తదితర వివరాలపై కలెక్టర్ చర్చించారు. సంబంధిత శాఖల ఉన్నతాధికారులు హాస్టళ్ళను తనిఖీ చేసిన వివరాలను ప్రతి వారం తనకు నివేదించాలని ఆమె ఆదేశించారు. ఆయా హాస్టళ్ళను నియోజక వర్గాల స్పెషల్ ఆఫీసర్లకు ట్యాగ్ చేస్తే వారు కూడా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని చెప్పారు. ఆరోగ్య సమస్యలను విద్యార్థులు ప్రస్తావించినప్పుడు తేలికగా తీసుకోకుండా నిబంధనల ప్రకారం వారికి వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, బీసీ సంక్షేమ అధికారి నిర్మల జ్యోతి, గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి, దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు సువార్త, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల జిల్లా సమన్వయ అధికారి జయ, కేజీబీవీ జిసిడిఓ హేమలత, ఆయా శాఖల నియోజకవర్గ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ముగ్గురికి కారుణ్య ఉద్యోగాలు

## నియామక ఉత్తర్వులను అందజేసిన కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ సర్వీసులో చేరిన వారు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా చెప్పారు. కారుణ్య, ప్రత్యేక నియామక కోటాలో ఉద్యోగం పొందిన ముగ్గురికి గురువారం ఆమె నియామక పత్రాలను ఇచ్చారు. వీరిలో ఇద్దరు రెవెన్యూ డిపార్ట్మెంట్లో, మరొకరు దివ్యాగుల సంక్షేమ శాఖలో విధులు నిర్వహిస్తారు. విధుల నిర్వహణలో నైపుణ్యం పెంచుకొని ఉన్నత స్థానానికి చేరుకునేలా పనిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు సువార్త, కలెక్టరేట్ పరిపాలన అధికారి రవికుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఏపి కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బ్రహ్మంను కలిసిన మండవ మురళీకృష్ణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఇటీవల ఆంధ్రప్రదేశ్ కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన నాదెండ్ల బ్రహ్మం చౌదరిని ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవా సమాఖ్య ట్రస్ట్ చైర్మన్ మండవ మురళీ కృష్ణ మర్యాదపూర్వకంగా తాడేపల్లిలోని ఆయన కార్యాలయంలో కలిశారు. ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం, 1కె డోనార్స్ క్లబ్ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను మురళీకృష్ణ తెలిపారు. బ్రహ్మం చౌదరి కార్యక్రమాలను తెలుసుకుని భవిష్యత్తులో కలసి పనిచేద్దాం అన్నారు. ఈ నెల 24 వ తేదీ ఆదివారం ఒంగోలు బృందావన్ ఫంక్షన్ హాల్‌లో జరిగే 1కె డోనార్స్ క్లబ్ సభ్యుల ఆత్మీయ సమావేశానికి మురళీకృష్ణ ఆహ్వానించారు. బ్రహ్మం చౌదరి పాల్గొంటారని తెలిపారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన శ్రీ హర్షిణి విద్యార్థిని గేరా అభిద్న

ఒంగోలు, మేజర్‌న్యూస్ : క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కాకుండా మానసిక మరియు శారీరిక ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడతాయని క్రీడలలో రాణించిన వారు విద్యలను రాణించటానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని శ్రీ హర్షిణి విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్ అన్నారు. నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అమరావతి ఛాంపియన్షిప్ కప్ పోటీలలో భాగంగా శ్రీ హర్షిణి జూనియర్ కాలేజీ విద్యార్థిని గేరా అభిద్న జిల్లా స్థాయిలో జరిగిన వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించి జోనల్ లెవెల్ పోటీలకు అర్హత సాధించి, ఈనెల 20, 21వ తేదీలలో గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నందు జరిగిన ఏడు జిల్లాల



నుండి ప్రాతినిధ్య వహించిన జోనల్ లెవెల్ పోటీలలో కాంస్య బహుమతి గెలుచుకొని ఈనెల 24వ తేదీన తిరుపతిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటుందని తెలియజేశారు. చైర్మన్ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ మా కాలేజీ విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యతనిస్తుందని దానిలో భాగంగా ఈరోజు గేరా అభిద్న అమరావతి ఛాంపియన్షిప్ కప్ రాష్ట్రస్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీలలో పాల్గొనడం చాలా ఆనందకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీప్రైవేట్‌స్కూల్స్ అసోసియేషన్ జిల్లాఅధ్యక్షుడు గేరాఅజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువు, క్రీడలు రెండు, రెండుకళ్ళుగా భావించి ఉన్నతస్థాయిలో ఎదగటానికి కృషిచేయాలని అన్నారు. శ్రీ హర్షిణి విద్యాసంస్థల కరస్పాండెంట్ గోరంట్ల కవిత, కళాశాల డీన్ డి.ఆంజనేయులు, జనరల్ మేనేజర్ శివరాం, ప్రిన్సిపల్ రమేష్ కళాశాల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# రెండో రోజు ఉత్సాహంగా ఒంగోలు కళా ఉత్సవాలు




ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజలను చైతన్యపరిచి, ఉద్యమ మార్గంలో నడిపే శక్తి పాటకు ఉందని ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సిపిఐ రాష్ట్ర 18వ మహాసభలను పురస్కరించుకొని ఒంగోలులోని సిబిఎన్ రీడింగ్ రూమ్ హాలులో ఏపీ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఒంగోలు కళా మహోత్సవాలు రెండవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభకు ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నల్లూరు వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలకు భూములు పంచింది, కూలిరేట్లు పెంచింది. కార్మికులకు హక్కులను, చట్టాలకై నిర్వహించిన పోరాటాలకు ఆయుధం అయింది పాట అని అన్నారు. ఏపీ ప్రజానాట్యమండలి పాటను తన ఆయుధంగా మలుచుకొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ప్రజా చైతన్యం కోసం, సమాజంలో నెలకొని ఉన్న రుగ్మతలను రూపుమాపటం కోసం కళా ఉద్యమం కొనసాగిస్తుందని పేర్కొన్నారు. కళాఉత్సవాల పేరుతో నిర్వహిస్తున్న కళారూపాలను ప్రజలు కళాకారులను ఉత్సాహపరచాలని ఈ సందర్భంగా కోరారు. సినీ గేయ రచయిత ఎస్.కె మీరా మాట్లాడుతూ పామరులకు సైతం వేదిక ఇచ్చిన గొప్ప చరిత్ర కమ్యూనిస్టు పార్టీది అని పేర్కొన్నారు. తాను చదివింది మూడో తరగతి అయినా ఎర్రజెండా నీడలో ఎన్నో పాటలు, ప్రజా ఉద్యమాలలో పాల్గొని పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. మంచి పాటలు ప్రజలను చైతన్య పరుస్తూ, ఆలోచనలు రేకెత్తిస్తూ, మంత్రముగ్ధులను చేస్తూ, ఉర్రూతలూగించాయి. అనంతరం విశాఖ జిల్లా కళాకారులు ప్రదర్శించిన ఓ రాక్షసుడు నాటిక ఆర్ఎస్ఎస్ కనుసన్నలలో మోదీ పాలనను గుర్తు చేస్తూ సాగింది.

# వైభవంగా రామలింగేశ్వర స్వామి, భక్తాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు మంగమూరు రోడ్డు వడ్డివానికుంటలో వేంచేసి ఉన్న శ్రీ సీతారామాంజనేయ దేవస్థానం నందు రామలింగేశ్వర స్వామి, భక్తాంజనేయ స్వామి వార్ల విగ్రహల దాత, పూజా కార్యక్రమాల దాత రావినూతల శ్రీనివాసరావు భాను రేఖ దంపతుల సహకారంతో స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వావసు నామ సంవత్సర శ్రావణమాస బహుళ త్రయోదశి గురువారము పుష్యమి నక్షత్రాయుక్త తులా లగ్న పుష్కరాంశము అభిజిత్ లగ్నమందు రామలింగేశ్వర స్వామి, భక్తాంజనేయస్వామి వారికి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వర పూజ, పుణ్యా హవాచనం, అఖండప్రతిష్ఠాపన, రక్షాబంధనపూజ, నవగ్రహ మండపారాధన, పంచామృత అభిషేకములు, దేవతమూర్తులకు అతివాస కార్యక్రమాలు, గణపతి రుద్ర పంచసూక్త మన్యసూక్త హెూమాలు, పూర్ణాహుతి కార్యక్రమాలన్నియు రుత్వికులు మణిశర్మ, జంగాకృష్ణశాస్త్రి, వంశికృష్ణ, మురళిశర్మ, చైతన్యకృష్ణ వారి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం ధర్మకర్తలు పేరకం నాగాంజనేయులు నాగలత దంపతులు పల్లవి హరికృష్ణ అనంతలక్ష్మి స్థానిక భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వార్ల విగ్రహాల ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## నేషనల్ యూత్ ఎక్సలెన్సీ అవార్డును అందుకున్న దర్శి యువకుడు



దర్శి, మేజర్‌న్యూస్: జమ్మూ కాశ్మీర్‌కి చెందిన లైవ్ ఫర్ అదర్స్ బింగ్ హెల్ప్ ఫుల్ ఫౌండేషన్ సంస్థ దేశ వ్యాప్తంగా సామాజిక, సోషల్ వర్క్ చేస్తున్న వారిని గుర్తించి జాతీయ స్థాయిలో అన్ని రాష్ట్రాల్లో ఎంపిక చేసిన యువతి యువకులకు అందచేస్తున్న నేషనల్ యూత్ ఎక్సలెన్సీ అవార్డును దర్శి పట్టణానికి చెందిన వి.సాయి శ్రీహరి ప్రవీణ్ ఎంపికై, బుధవారం జమ్మూ కాశ్మీర్‌లోని జమ్మూ యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో జమ్మూ కాశ్మీర్ మాజీ డిజిపి ఎస్పి వైడ్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రోత్సహించేలా గుర్తించి నాకు అవార్డును అందించిన సంస్థ ప్రతినిధులకు సాయి శ్రీహరి ప్రవీణ్ ధన్యవాదాలు తెలియజేశారు. నెహ్రూ యువ కేంద్రం లో జాతీయ వాలంటీర్‌గా, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్‌గా, ఎన్ఎస్ఎస్, యుఎన్‌వి, పలు రాష్ట్ర జాతీయ స్థాయి వాలంటీర్ల సంస్థల కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉన్న నా కార్యక్రమాలను గుర్తించి అవార్డును అందించడం సంతోషంగా ఉందన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




తాళ్లూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం తక్షణమే కార్మికుల అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో స్కీం వర్కర్స్ ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి బోడపాటి హనుమంతరావు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం బ్రిటీష్ కాలం నుండి పోరాడి తెచ్చుకున్న హక్కులను కాలరాస్తున్నారని అన్నారు. అంగన్వాడీ వేతనాలు పెంచాలని, ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చెయ్యాలని, సంక్షేమ పథకాలు అమలు చెయ్యాలని, గ్యాడ్యూటీ రూ. 1.50 లక్షలు ఇవ్వాలని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చెయ్యాలని నినదించారు. నూతన కమిటీ ఎన్నిక మండల సీఐటీయూ కన్వినర్గా పూనూరి రామారావు మరో 12 మందితో కమిటీ వేసారు. వారిలో వెంకట రమణ, నాగమణి, వాణి, పద్మావతి, విశ్వ వాణి, పుష్పలత, సుషన్న, సుహాషిణి, సాల్మన్, ఆర్ సునీతలు ఉన్నారు.

## నిరుపేద కుటుంబానికి లయన్స్ ఆసరా



దర్శి మేజర్ న్యూస్. పట్టణంలోని పొదిలి రోడ్డులోని కోర్టుకు వెళ్లే దారిలో నివాసం ఉన్నటువంటి రోజు వారి కూలీ పనులు చేసుకునే ఒక నిరుపేద కుటుంబములోని కుటుంబ పెద్ద ఐదు రోజుల క్రితము అనారోగ్యముతో మృతి చెందిన విషయం లయన్స్ క్లబ్ ఆఫ్ దర్శి స్నేహ క్లబ్ సభ్యుల దృష్టికి రావడం జరిగింది. అందులో భాగంగా గురువారం ఆ మృతుని కుటుంబానికి ఒక నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను 25 కేజీల బియ్యం, వంటనూనె, కందిపప్పు, బెల్లం,చింతపండు, ఉల్లిపాయలు, కొబ్బరి నూనె, పండ్లు మొదలగు నిత్యవసర సరుకులను వారి కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమానికి గ్యాట్ మార్కెటింగ్ కోఆర్డినేటర్ కల్లూరి విద్యాసాగర్ రెడ్డి, క్లబ్ సెక్రటరీ పి వి సత్యనారాయణ గుప్తా ట్రెజరర్ గుడిపాటి అశోక్, క్లబ్ సభ్యులు ధనిరెడ్డి వెంకట్‌రెడ్డి, కాశీంసాహెబ్, బిజ్జం నాగార్జునరెడ్డి పాల్గొన్నారు.

# దళిత నాయకులపై 16 ఏళ్ల నాటి పోలీస్ కేసు కొట్టివేత



ఒంగోలు, మేజర్‌న్యూస్: దళిత నాయకులు నీలం నాగేంద్రరావు, నూకతోటి బాబురావు, బ్రహ్మయ్య మాదిగ, మోహన్ కుమార్ ధర్మ పలనాటి శ్రీరాములు, అంచె పోగు ముత్తయ్యలపై 2009వ సంవత్సరంలో ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును ఈరోజు న్యాయస్థానం కొట్టివేసింది. 2009 సంవత్సరములో ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలోని మద్దిరాలపాడు గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని అగ్రకులస్తులు పడగొట్టారు. ఈ విషయంపై చీరాల హైవేపై దళిత నాయకులు రాస్తారోకో నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన అగ్రకుల నిందితులపై అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ఆందోళన చేశారు. దీనితో వందలాది వాహనాలు ఒంగోలు చీరాల హైవేపై నిలిచిపోయాయి. ఈ సంఘటనతో ఒంగోలు తాలూకా పోలీసులు ఒంగోలు తాలూకా సిఐ లక్ష్మణ్ తన సిబ్బందితో వచ్చి ఆందోళనకారులతో చర్చించారు. దళిత నాయకుల డిమాండ్ మేరకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయించారు. అప్పటి జిల్లా కలెక్టర్ స్పందించి డిఆర్ఓ మేకా రవీంద్ర బాబును పంపించారు. దళిత నాయకులతో చర్చలు జరిపారు. అంబేద్కర్ విగ్రహాన్ని అదే స్థానంలో ప్రతిష్టిస్తామని హామీ ఇచ్చారు. తర్వాత కాలంలో మద్దిరాలపాడు నెప్పల సుబ్బారాయుడు ఎస్సీ కాలనీ వద్ద తిరిగి అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించారు. అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసమైన స్థానంలో ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో 2009వ సంవత్సరంలో అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన వారిని అరెస్టు చేయాలనే డిమాండ్లతో రాస్తారోకో చేసిన దళిత నాయకులపై ఒంగోలు తాలూకా పోలీసు వారు కేసు నమోదు చేశారు. గత 16 సంవత్సరాలుగా వాయిదా పడుతూ వస్తున్న ఈ కేసు ఈరోజు విచారణ జరిపి మూడవ అదనపు మ్యాజిస్ట్రేట్ నవ్య శ్రీ పోలీసు వారు పెట్టిన కేసును కొట్టివేశారు. ఈ కేసులో దళిత నాయకులు తరఫున సీనియర్ న్యాయవాది పిట్టల లక్ష్మయ్య, నాగేశ్వరరావులు వాదించారు.

# ఉత్తమ అవార్డు గ్రహీత తహసీల్దార్‌కు ఘన సన్మానం



కొమరోలు, మేజర్‌న్యూస్: ఉత్తమ అవార్డు గ్రహీత తాసిల్దార్ డి.భాగ్యలక్ష్మిని స్థానిక తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు, సర్వేయర్లు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి స్థానిక డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య అధ్యక్షత వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాసిల్దార్ డి.భాగ్యలక్ష్మి బాధ్యత చేపట్టిన సంవత్సరం కాలంలోనే సిబ్బంది అందరినీ సమన్వయం చేసుకుంటూ, ఎప్పటికప్పుడు పై అధికారులు అందించిన సమాచారాన్ని కింది స్థాయి సిబ్బందికి తెలియజేస్తూ, సిబ్బందికి అవసరమైన సహకారాన్ని అందిస్తూ, ప్రజల సమస్యల పరిష్కారంలో జిల్లా ప్రగతిలో ఏమాత్రం పై అధికారులతో మాట పడకుండా కిందిస్థాయి సిబ్బందిని నొప్పించకుండా ఉత్తమ సేవలు అందించినందునే పై అధికారులు గుర్తించి ఉత్తమ తాసిల్దార్‌గా అవార్డును అందజేయడం జరిగిందని తెలియజేశారు. అనంతరం ఉత్తమ అవార్డు గ్రహీత తాసిల్దార్ మాట్లాడుతూ మండల తాసిల్దార్‌గా ఉత్తమ అవార్డు వచ్చిందంటే అది నా ఒక్కరికే పరిమితం కాదని, తాసిల్దార్ కార్యాలయంలోని సిబ్బంది, వీఆర్వోలు, సర్వేయర్లు అందరి సహకారంతోనే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలిగానని, అందుకు గుర్తింపుగానే ఉత్తమ అవార్డు రావడం జరిగిందని, ఇది అందరికీ సొంతమని ఆమె తెలియజేశారు. అలాగే స్థానికంగా కూడా ప్రజా ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు, రాజకీయ ప్రతినిధులు అందరి వైపు నుండి ఎటువంటి ఒత్తిడి లేకుండా సహకారం ఉన్నందునే మెరుగైన సేవలు అందించే దానికి అవకాశం దక్కిందని, అందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కార్యాలయ సిబ్బంది అందరూ ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తూ దుశ్శాలువ, పూలమాల, బొకేతో ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో స్థానిక ఆర్ఐ డిటి పి.సిద్దయ్య, కార్యాలయ సిబ్బంది నాయక్, రంగా, శ్రీవిద్య, ఉషారాణి, వీఆర్వోలు, సర్వేయర్లు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

## ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక




చీరాల, మేజర్‌న్యూస్: ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) సంఘం బాపట్ల జిల్లా ప్రథమ మహాసభ చీరాల లో బుధ, గురు వారాలలో జరిగింది. సందర్భం సందర్భంగా సంఘం జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీకి అధ్యక్షులుగా పెనుమాక ఆదాము, ప్రధాన కార్యదర్శిగా గుంటగాని ఇమ్మానియేల్, కోశాధికారిగా వి.రత్నబాబులతో పాటు కమిటీ ఉపాధ్యక్షులుగా చిమట వీరాస్వామి, డి ప్రభాకర్, జి కోటేశ్వరమ్మ, యు. సామేల్, కార్యదర్శులుగా వై. సింగయ్య, నూతలపాటి రాజు, బత్తుల విశ్వేశ్వరరావు, ఎం. అంకారావు, దాసరి అలివేలు. కమిటీ సభ్యులుగా దుడ్డు సామ్యూల్, గేరా క్రాంతి సాగర్, కట్టా వెంకటరావు, గొల్లప్రోలు శివ నాగేశ్వరరావు, కే. కాంతారావు, పండ్లూరి సురేష్, కె. వెంకటేశ్వర్లు, ఎం.కోటయ్య, జ్యోతి వెంకటరావు, ఎన్. రవిబాబు, సి. హెచ్. ప్రమీల, లతో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ ఎన్నిక ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. ఉమామహేశ్వర రావు సమక్షంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ సభ లో ప్రవేశపెట్టగా మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ యూనియర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.సామ్రాజ్యం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.వసంతరావు, చీరాల సిఐటియు అధ్యక్షులు ఎన్.బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరి:సిఐ




చీమకుర్తి, మేజర్‌న్యూస్:వినాయకచవితి సందర్భంగా గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని చీమకుర్తి సి.ఐ ఎం.సుబ్బారావు తెలియజేశారు. విలేకరులతో చీమకుర్తి సిఐ ఎం.సుబ్బారావు మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా విగ్రహాలు పెట్టేవారు పోలీస్‌స్టేషన్లో ఖచ్చితంగా పర్మిషన్ తీసుకోవాల న్నారు. ఉత్సవాలల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. ప్రజలందరూ పోలీసులు ఇచ్చే సూచనలు పాటించి, గణేష్ పండుగను శాంతియుతంగా, భక్తి పరవశంతో నిర్వహించుకోవాలని చీమకుర్తి సీఐ ఎం. సుబ్బారావు విజ్ఞప్తి చేశారు.

## ఐద్వా జిల్లా అధ్యక్ష,కార్యదర్శులుగా సయ్యద్ షర్మిల, కంకణాల రమాదేవి





ఒంగోలు, మేజర్‌న్యూస్ : అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా 13వ మహాసభలు ఈనెల 19, 20 తేదీలలో కొండెపి లోని గుడిపల్లి చందు కళ్యాణ మండపంలో జరిగాయని ఆ సభల్లో జిల్లా అధ్యక్షులుగా సయ్యద్ షర్మిల, కార్యదర్శిగా కంకణాల రమాదేవి ఎన్నికైనట్లు జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి తెలియజేశారు. ఏడు మందితో జిల్లా ఆఫీస్ బేరర్స్, 19మందితో జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మహాసభల్లో 8 తీర్మానాలు చేసినట్లు ఆమె తెలిపారు. గురువారం ప్రజాసంఘాల కార్యాలయంలో విలేకరులతో ఆమె మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలను బలోపేతం చేయాలని, జీరో వడ్డీ హామీని అమలు చేయాలని, డ్వాక్రా ఉత్పత్తుల కు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని మహాసభలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయన్నారు.

# నూతన ఛైర్మన్‌గా సీతారామయ్య ప్రమాణ స్వీకారం



కురిచేడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కురిచేడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ చైర్మన్‌గా గురువారం ఆవులమంద గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు పిడికిటీ సీతారామయ్య ఘనంగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి గ్రామంలోని రైతులు, టిడిపి పార్టీ నాయకులు సహకార సంఘం అధికారులు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారానికి ముందు, సంఘం నియమావళి, విధి విధానాలను అనుసరించి అధికారి సమక్షంలో పిరికిటీ సీతారామయ్య ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి తనకు ఈ పదవికి నామినేట్ చేసిన దర్శి టిడిపి పార్టీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి, లలిత్ సాగర్ తనకు సహకరించిన మండల టిడిపి పార్టీ నాయకులందరికీ, రైతులందరికీ కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు. రైతులకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించడానికి, పంట రుణాలను సులభతరం చేయడానికి, వ్యవసాయ పరికరాలు ఎరువులను సకాలంలో అందుబాటులో ఉంచడానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సీతారామయ్య కష్టపడే నాయకుడని, ఎప్పుడు రైతు పక్షాన నిల్చుంటాడని అతని నాయకత్వంలో సహకార సంఘం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రమాణస్వీకారం అనంతరం సీతారామయ్యను టిడిపి నాయకులు రైతులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పూలదండలు శాలవాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు విడతల నేమిలయ్య, కాట్రాజు నాగరాజు, గడ్డం బాలయ్య, గొట్టిపాటి రామయ్య, పత్తి రవి, వెంకట రామయ్య, మస్తాన్, నాగేంద్రం, గొట్టిపాటి అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## మెరుగైన సమాజ నిర్మాణానికి అక్షరాస్యత అవసరం: కమిషనర్ రవీంద్ర

అద్దంకి, మేజర్‌న్యూస్: మెరుగైన సమాజ నిర్మాణానికి అక్షరాస్యత అవసరమని పురపాలక కమిషనర్ డి రవీంద్ర అన్నారు. వయోజన విద్యపై మెప్మా ఆర్పీలకు ఒకరోజు శిక్షణా శిబిరం పురపాలక కార్యాలయం వద్ద గురువారం జరిగింది. సీఎంఎం సత్యవతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ కేరళ రాష్ట్రం నూరుశాతం అక్షరాస్యత సాధించినట్లు వివరించారు. అలాగే అద్దంకి పురపాలక సంఘంలోని 4700 మంది నిరక్షరాస్యుల్ని అక్షరాస్యులుగా మార్చాలన్నారు. దీనికోసం వాలంటీర్లుగా పని చేసే వారిని ఎంపిక చేసుకుని వారి ద్వారా అక్షరవ్యాప్తికి సహకరించాలన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా సమన్వయకర్త శ్రీనివాస్ మాట్లాడుతూ నిరక్షరాస్యులను గుర్తించడం వారికి విద్యాబుద్ధులు నేర్పించడమే ఈ పథకం ఉద్దేశ్యం అన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 85 వేల మంది నిరక్షరాస్యుల్ని గుర్తించినట్లు వివరించారు. ఈనెల 8వ తేదీన ప్రారంభమైన శిక్షణ మార్చి నెలాఖరు లోపు వంద గంటల పాటు వాలంటీర్లు పని చేయాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో సీఈఓ శ్రీలత, ఆర్పీలు పాల్గొన్నారు.



## సచివాలయం సిబ్బంది బాధ్యతగా పని చేయాలి: మున్సిపల్ కమిషనర్

కనిగిరి, మేజర్‌న్యూస్: సచివాలయ సిబ్బంది బాధ్యతగా పని చేసి ప్రజల మన్ననలు పొందాలని మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. గురువారం పురపాలక సంఘం పరిధిలోని ఇందిరాకాలని, శంఖవరం సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ సచివాలయానికి వచ్చే ప్రజలతో వినయంగా మెలగాలని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను నోటీస్ బోర్డులో ప్రదర్శించాలన్నారు. స్పందన, సీఎంవో కాల్‌సెంటర్, ఏఎంఎస్ అర్జీలకు సత్వరమే పరిష్కరింప చేయాలని సచివాలయ ఉద్యోగులకు సూచించారు. ఫీల్డ్‌కు వెళ్ళేటప్పుడు మూమెంట్ రిజిస్టర్ నందు నమోదు చేసి వెళ్ళాలన్నారు. సచివాలయ సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. విధులకు గైర్హాజరైతే చర్యలు తప్పవని సిబ్బందికి హెచ్చరించారు.

## ఉద్యోగస్తులకు పిఆర్‌సి అమలు చేయాలి



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఉద్యోగస్తులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలని కూటమి ప్రభుత్వానికి వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మాట్లాడుతూ ఉద్యోగుల పిఆర్‌సితో పాటు వివిధ అంశాలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి సర్కార్ ఇప్పుడు వాటిని విస్మరిస్తోందని అన్నారు.. టిడిపి కంటే వైసీపీ పాలనే మంచిదని అభిప్రాయానికి ఇప్పుడు ఉద్యోగులు కూడా వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వైసిపి అధికారంలో ఉన్న సమయంలో రెండేళ్లు కరోనా కారణంగా ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రాన ఉన్నా కుడా ఉద్యోగస్తులకు కొంత ఐఆర్ ఇచ్చారని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం మళ్లీ వస్తుందని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కూటమి సర్కార్ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతారని ఆయన విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగుల హక్కులను విస్మరిస్తే, వారికీ వైసీపీ అండగా నిలబడి పోరాటం చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

## గొర్రెల, మేకల పెంపకార్ల మహాసభలను జయప్రదం చేయండి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం పిలుపు గొర్రెలు, మేకల పెంపకం దారుల సమస్యలు పరిష్కారం కోసం జియంపియస్ నిరంతరం పోరాడుతున్నది. పోరాటాల ద్వారానే వృత్తిని కాపాడుకోగలమని జిఎంపిఎస్ భావిస్తున్నది. వృత్తిరక్షణ .వృత్తిదారుల సంక్షేమ కోసం ఈ నెల 26, 27 తేదీలలో ఒంగోలులో జరిగే రాష్ట్ర ఏడో మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం కమ్మ పాడు గ్రామంలో సంఘం ఆధ్వర్యంలో మహాసభల కరపత్రం విడుదల చేయడం జరిగినది. ఈ కరపత్రం విడుదల కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఖండే బాలకృష్ణ మాట్లాడుతూ మండలంలోవ్యవసా యానికి అనుబంధంగా గొర్రెలు మేకల పెంపకం ప్రధానమైన జీవనాధారంగా ఉంది. గ్రామీణ స్థాయిలో సొసైటీలు జిల్లా స్థాయిలో యూనియన్లు రాష్ట్రస్థాయిలో ఫెడరేషన్లు ఏర్పాటు చేశారు. కానీ వీటికి తగినన్ని నిధులు ప్రభుత్వాలు కేటాయింపులు చేయటం లేదని వారన్నారు. మానవ సమాజానికి బలమైన నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్న కీలకమైన రంగం. వృత్తిలో చిన్న, సన్న కారు ,పేద రైతులు పెంపకం దారులుగా ఉన్నారు. ఏ ప్రభుత్వం వచ్చిన ఈ రంగం అభివృద్ధి కోసం తీసుకుంటున్న చర్యలు నామాత్రంగా ఉన్నాయి. గోకులం షెడ్లు గొర్రెలు మేకల పెంపకం దారులకు ఎక్కడ ఇచ్చినట్లు దాఖలు లేవు. రాబోయే వార్షిక ప్రణాళికలో గోకుల షెడ్లు పెంపకం దారులకు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం. శేషయ్య, బోల రమణయ్య, బోల చిన్నయ్య, గోసు బాలకాశిరాజు, కమ్మనేతి నాగేశ్వరరావు, బోల బాల గురవయ్య, బోలనాగరాజు, బోల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## కంకణంపాడు సచివాలయాన్ని ఎంపిడివో తనిఖీ

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని కంకణంపాడు సచివాలయమును మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహిస్తూ సిబ్బందికి పలు సూచనలు చేశారు సిబ్బంది సమయపాలన పాటించాలని ప్రతి ఒక్కరూ బయోమెట్రిక్ అటెండెన్స్ నమోదు చేయాలని వర్క్ ఫ్రం హెూం, వాహన మిత్ర, తల్లికి వందనం, సర్వేలన్నీ త్వరగా పూర్తి చేయాలని సర్వేల విషయంలో సిబ్బంది ఎవరికీ మినహాయింపు లేదని డిజిటల్ అసిస్టెంట్ ఏపీ సేవా సర్వీసెస్ అమౌంట్ పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తిచేయాలని ఇన్ ఎలిజిబుల్ అయినటువంటి వికలాంగుల అర్జీలను స్వీకరించి అప్డేట్ చేయుటకు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి తెలిపారు. సచివాలయ పరిధిలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి సంక్షేమ పథకాలు వారికి అందే విధంగా ప్రతి సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కమ్మరి పార్వతమ్మకు ఘన సన్మానం

పామూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా నంద్యాల పార్లమెంట్ టిడిపి మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ గురువారం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఘన సన్మాన మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి నొస్సం నాగేంద్ర చారి, పట్టణ యువ నాయకులు నొస్సం సుఖేష్ ఆచార్యులు పాల్గొని అభినందన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘ గౌరవ అధ్యక్షులు చిలికిచర్ల ప్రకాష్ రాజ్, దేవస్థాన చైర్మన్ ముండ్లపాటి దర్శనాచారి, యువ నాయకులు శివ బ్రహ్మం, అనిల్, సానాల శ్రీశైలం పాల్గొన్నారు.

## నోటీసులు అందుకున్న పింఛను దారులు అప్పీలు చేసుకోవాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ భరోసా వికలాంగుల పెన్షన్ పొందుతూ వైద్య పరీక్షల అనంతరం తాత్కాలిక నోటీసులు అందుకున్న పెన్షనుదారులు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 25 లోపు ఎంపిడిఓ కార్యాలయంలో అప్పీలు చేసుకోవాలని ఎంపిడిఓ ప్రభాకర శర్మ తెలిపారు. అప్పీలు దరఖాస్తు వెంట ధరఖాస్తు ఫారం, నోటీసు కాపీ, రేషన్ కార్డు, సదరం సర్టిఫికేట్, ఆధార్ కార్డు జెరాక్స్ ఫారాలు జతపరచాలని కోరారు. ఈ అవకాశాన్ని నోటీసులు అందుకున్న ఎన్టీఆర్ భరోసా వికలాంగుల పింఛనుదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్దదోర్నాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.సావిత్రి వెల్లడించారు. 2025- 2026 విద్యా సంవత్సరం దోర్నాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ప్రథమ సంవత్సరం డిగ్రీ కోర్సుల ప్రవేశాల కోసం అర్హత కలిగిన విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడు చున్నవి అని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ నేతృత్వంలో నాణ్యమైన విద్యను అందించే నిపుణులైన అధ్యాపక బృందం పనిచేస్తుందని తెలియజేశారు. మన కళాశాలలో లభ్యమయ్యే కోర్సులు బి.ఏ.(పొలిటికల్ సైన్స్), బీకాం (కంప్యూటర్ అప్లికేషన్స్), బీ.ఎస్సీ (కంప్యూటర్స్ సైన్స్), బీఎస్సీ(ఫిజిక్స్), బీఎస్సీ (బోటనీ)పై కోర్సులలో దరఖాస్తుల కోసం ఆహ్వానిస్తున్నా మని చెప్పారు. ఈ కళాశాలలో ప్రత్యేక అర్హత కలిగిన అధ్యాపకులు, గేమ్స్ కెరీర్ గైడెన్స్ సెల్, స్కాలర్షిప్ సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. ఈ అవకాశం విద్యార్థులకు ఎంతో గొప్ప సువర్ణ అవకాశమని, అందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోగలరని తెలియజేశారు. ప్రవేశాలకు సంబంధించి పూర్తి సమాచారం, దరఖాస్తు విధానం కోసం కళాశాలను ప్రత్యక్షంగా సంప్రదించగలరు లేదా అధికార నోటిఫికేషన్ చూడగలరు. అడ్మిషన్స్ కోసం 6303794980, 9505723036లను సంప్రదించాలన్నారు.




## హెల్మెట్‌పై ప్రజలకు అవగాహన కల్పించండి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: హెల్మెట్‌పై ప్రజలకు అవగాహన కల్పించి వారి ప్రాణాలను కుటుంబ బాధ్యతను గుర్తు చేసే విధంగా ప్రోత్సహించాలని కనిగిరి డిఎస్పి సాయి ఈశ్వర యశ్వంత్ కోరారు. గురువారం మండలంలోని వెలిగండ్ల పోలీస్ స్టేషన్ సందర్శనకు వచ్చిన సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు అనేక పనులతో ద్విచక్ర రహదారులపై ప్రయాణిస్తున్నందున కుటుంబం వారిపై ఆధారపడి ఉంటున్నందున కుటుంబ యజమానిపై బరువు బాధ్యతలు ఉన్నాయని అలాంటి వ్యక్తులు ద్విచక్ర వాహనాలపై ప్రయాణంలో ప్రమాదాలు జరుగుతున్నాయని వాటి నుండి సంరక్షణ పొందేందుకు ప్రమాదాలు జరిగినప్పుడు శిరశాస్త్రం ధరించి ఉంటే ప్రాణాలు కాపాడుకోవచ్చని ఆ విధంగా ప్రజలను అవగాహన కల్పించాలని విలేకరులను కోరారు. ఈ క్రమంలో విలేకరులకు ఎస్ఐ కృష్ణ పావని సహకారంతో హెల్మెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పామూరు సిఐ భీమా నాయక్, ఎస్ఐ కృష్ణ పావని, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# టిడిపితోనే దర్శి అభివృద్ధి

## సీఎం చంద్రబాబు హామీల అమలుతో అభివృద్ధి అడుగులు

## డిగ్రీ కళాశాల నిర్మాణానికి సీఎం అంగీకారం: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

దర్శి, మేజర్‌న్యూస్: దర్శిలో సుమారు రూ.17 కోట్లతో డిగ్రీ కాలేజ్ నిర్మాణాన్ని చేపట్టే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబును కోరగా అంగీకరించారని, ప్రజా సమస్యలను పరిష్కరించే నాయకుడు సీఎం నారా చంద్రబాబు నాయుడు అని దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. స్థానిక కురిచేటి రోడ్‌లోని మోడల్ స్కూల్ పక్కన గల డిగ్రీ కళాశాల స్థలాన్ని గురువారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఇటీవల దర్శి పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి ఇచ్చిన హామీల్లో భాగంగా దర్శిలో డిగ్రీ కళాశాలకు పక్కా భవనాలు నిర్మించేందుకు అంచనాలను రూపొందించేందుకు సంబంధిత అధికారులు దర్శి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ ఏవి కవిత, ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రభుదాస్, డి.ఈ రమణయ్య, ఎ.ఈ జగదీష్, కలిసి స్థల పరిశీలన చేశారు. వెంటనే నిర్మాణాన్ని చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అందుకు అవసరమైన అంచనాలు తయారు చేసి జిల్లా అధికారులకు పంపి ఆమోదం పొందాలని కోరారు. కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం, ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ నిర్మాణం, ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం, తూర్పు బీరాయిపాలెం గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన రోడ్లు నిర్మాణం, 93 మందికి ఇళ్ల పట్టాల పంపిణీ, ఉల్లగల్లు లింకు రోడ్డు నిర్మాణం, ఇలా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా దరిశి అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని తెలిపారు. దాదాపు 14 జూనియర్ కాలేజీలు ఉన్నాయని కానీ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ భవనాలు లేక తాత్కాలికంగా ప్రభుత్వ పాఠశాలలో క్లాసులు నిర్వహిస్తున్నారని దీనివల్ల విద్యార్థిని, విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యార్డు చైర్మన్ దారం నాగవేణి – సుబ్బారావు, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్నా, నాయకులు సానే సుబ్బయ్య, వాసు తదితర నాయకులు ఉన్నారు.



# రైతుల కళ్ళల్లో ఆనందం సీఎం చంద్రబాబు ధ్యేయం



**మొదటి పేజీ తరువాయి** ఎంతో సంతోషంగా వచ్చాయమ్మ అని చిరునవ్వుతో సమాధానమిచ్చారు. ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు సకాలంలో అందుతున్నాయా, అధిక రేట్లకు అమ్ముతున్నారా, కల్తీ విత్తనాలు వస్తున్నాయా, వ్యవసాయ అధికారులు మీ దగ్గరకు వస్తున్నారా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతు బాగుంటే రాజ్యం బాగుంటుందని, అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు రైతుల కోసం పొలాల బాట నేపథ్యంలో మీ దగ్గరకు వచ్చానని, ఏ ఇబ్బంది వచ్చినా నేరుగా నన్ను కలవచ్చు అని చెప్పారు. పిల్లలు ఏం చదువుతున్నారు తల్లికి వందనం వచ్చిందా మీకు పెన్షన్ వస్తుందా ఇలా ప్రభుత్వ పథకాలు ఏవేవి మీకు అందుతున్నాయనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు.





## ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన చైర్మన్‌గా

# పిడికిటి సీతారామయ్య ప్రమాణ స్వీకారం

కురిచేడు, మేజర్‌న్యూస్: కురిచేడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఏసిఎస్) లిమిటెడ్ చైర్మన్‌గా ఆవులమంద గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు పిడికిటి సీతారామయ్య గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామంలోని రైతులు, టిడిపి నాయకులు, సహకార సంఘం అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి తనకు పదవికి నామినేట్ చేసిన దర్శి ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి, లలిత్ సాగర్ తనకు సహకరించిన మండల పార్టీ నాయకులు, రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించడానికి, పంట రుణాలను సులభతరం చేయడానికి, వ్యవసాయ పరికరాలు ఎరువులను సకాలంలో అందుబాటులో ఉంచడానికి కృషి చేస్తానని చెప్పారు. అలాగే, సహకార సంఘాన్ని మరింత పటిష్ఠం చేసి, అన్ని వర్గాల రైతులకు అండగా నిలుస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు గొట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సీతారామయ్య కష్టపడే నాయకుడని, ఎప్పుడు రైతు పక్షాన నిల్చుంటాడని అతని నాయకత్వంలో సహకార సంఘం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం సీతారామయ్యను టిడిపి నాయకులు రైతులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పూలదండలు శాలవాలు కప్పి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు విడతల నేమిలయ్య, కాట్రాజు నాగరాజు, గడ్డం బాలయ్య, గొట్టిపాటి రామయ్య, పత్తి రవి, వెంకట రామయ్య, మస్తాన్, నాగేంద్రం, గొట్టిపాటి అజయ్‌లు పాల్గొన్నారు.





# 24న పర్యావరణ ప్రతిమల పోటీల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే దామచర్ల దంపతులు



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని రవిప్రియా మాల్‌లో డిజెఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భళా.. గణేష్ పేరుతో వినాయకస్వామి పర్యావరణ ప్రతిమల పోటీ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, సతీమణి నాగసత్యలతలు గురవారం వారి నివాసంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. రెండు విభాగాలుగా విభజిస్తూ మొదటి విభాగంలో 10 సంవత్సరాలు నుంచి 15 సంవత్సరాలు, రెండోవిభాగంలో 16 సంవత్సరాలు నుండి 25 సంవత్సరాలు వరకు పాల్గొన్నవచ్చని పేర్కొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.10 వేలు, రెండో బహుమతి రూ 5 వేలు, మూడో బహుమతి రూ 2 వేలు రూపాయలు, ముగ్గురుకి ప్రోత్సాహక బహుమతులు ఇవ్వనున్నట్టు వెల్లడించారు. వేదిక రవి ప్రియా మాల్, 24.08.2025న మధ్యాహ్నం 3 గంటల నుంచి రిజిస్ట్రేషన్ వివరాల కొరకు 9177582347, 9059603597లనం సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు. మట్టి గణపతిని తయారు చేయడానికి కావాల్సిన మట్టి వస్తువులు ఎవరకి వారే తెచ్చుకోవాలని సూచించారు.



# ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రత్యేక అవసరాలు కల్గిన విద్యార్థులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. జిల్లా సమగ్ర శిక్ష శాఖలోని సహిత విభాగం ఆధ్వర్యంలో ఏబిఎం హైస్కూల్లో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఉచిత పరికరాల నిర్ధారణ శిబిరాన్ని ఎమ్మెల్యే దామచర్ల ప్రారంభించారు. ప్రత్యేక అవసరాలు కావాల్సిన విద్యార్థులకు ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న చేయూత, ప్రోత్సహాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి ఏ.కిరణ్‌కుమార్, డిప్యూటీ ఎంఈవో ఏ.చంద్రమౌళీశ్వర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు. సహిత విద్య సమన్వయకర్త పి.నాగేంద్రనాయక్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.



# 23న 'స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర'ను పటిష్ఠంగా చేపట్టాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈ నెల 23న 4వ శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛాంధ్రా కార్యక్రమాన్ని పటిష్ఠంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఏపి సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, వర్చువల్‌గా జిల్లా కలెక్టర్లతో సమావేశమయ్యారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల క్రిష్ణ, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డిపిఓ వెంకట నాయుడు, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, సిపిడీసీఎల్ ఎస్ ఈ వెంకటేశ్వర రావు, మైన్స్ డిడి రాజశేఖర్, నగర పాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వర రావు, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ వరలక్ష్మి, డిఎస్ఓ పద్మశ్రీ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామంతో వ్యాధులు దూరం

బాపట్ల మేజర్ న్యూస్: ఆరోగ్యకరమైన ఆహారంతో క్రమం తప్పకుండా వ్యాయామం చేయడంతో దీర్ఘకాలిక వ్యాధులు కలుగకుండా ఉంటాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ అన్నారు. గురువారం స్థానిక ఏరియా ఆసుపత్రి సమావేశ మందిరంలో ఎన్ సి డి 4.0 (నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్) ఫేస్ టు జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమం పీహెచ్సీ, యు పి హెచ్ సి వైద్యులకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ విజయమ్మ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని వైద్యులకు సూచించారు. ముఖ్యంగా




ప్రతి గడపకు వెళ్లి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధులు వల్ల కలిగే ప్రమాదాలు, నివారణ, నిర్వహణ గురించి అవగాహన కల్పించారు. ఆరోగ్యకరమైన ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ధూమపానం మద్యపానం కు దూరంగా ఉంటూ ఒత్తిడిని తగ్గించుకోవాలన్నారు. ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం వల్ల ముందస్తు నివారణ చర్యలు తీసుకోవచ్చునని చెప్పారు. దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణకు శిక్షణ పొందిన ఆరోగ్య నిపుణులు కీలకపాత్ర పోషిస్తారని తెలియజేశారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ రత్న మన్మోహన్, ఎన్ సి డి పి ఓ డాక్టర్ లలితా రాజేశ్వరి, ట్రైనర్స్ గైనకాలజిస్ట్ డాక్టర్ శాంతి వైష్ణవి, దంత వైద్యులు శశి కుమార్, డాక్టర్ గోపీనాథ్ డాక్టర్ నితిన్ పాల్గొన్నారు.



## దోమల నివారణకు ఫాగింగ్

నిజాంపట్నం, మేజర్ న్యూస్: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దోమలు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు నిజాంపట్నం పంచాయతీ కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో డిప్యూటీ మరియు ఇన్చార్జి ఎంపీడీవో కుమారస్వామి గురువారం నిజాంపట్నం పంచాయితీలో మాఫియాన్ మందులతో పాగింగ్ చేయడం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల మండలంలోని ఆయా పంచాయితీ కార్యదర్శులు కుంటలలో నిలిచిన నీటిని బయటకు పంపే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మరియు దోమలు అభివృద్ధి చెందకుండా పక్కా పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని గ్రామాలలో పాగింగ్ నిర్వహించాలన్నారు. గ్రామ ప్రజలు ఇంటి ఆవరణలో ఉన్న పరికరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కొబ్బరి బోండాలు, కాళీ ప్లాస్టిక్ బాటిల్స్, ఖాళీ టైర్లు, చెడిపోయిన కూలర్లు, కుండలు, ఉంటే అందులో వర్షం నీరు చేరి లార్వా అభివృద్ధి చెందుతుంది లార్వా పుట్టి మూడు, నాలుగు రోజులకే ఏ డిస్ దోమగా మారి కాటేస్తుందన్నారు. తక్షణమే నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలి. ఇండ్లలో పండ్లు, కూరగాయలు కుళ్ళిపోతే వాటిపై దోమలు పెరిగే అవకాశం ఉందన్నారు. అదే సమయంలో దోమల నివారణ మందును ఉపయోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా పంచాయతీలోని మొదటి రోజు గోకర్ణ మఠం, పసుమర్తి వారి పలెం, గ్రామాలలో పాగింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కట్టా పోలేరమ్మ, ఉప సర్పంచ్ ఎం. మార్కండేయులు, కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు, బొలగాని పండు, సిబ్బంది ఉన్నారు.



## మండలంలో అంగన్వాడీ నిరసన

పామూరు, మేజర్న్యూస్: అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు సమస్యల పరిష్కారం కోరుతూ తాసిల్దార్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం నిరసన జరిగింది. సిఐటియు మాజీ జిల్లా నాయకుడు కొమ్మలపాటి మాల్యాద్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయలేదు అన్నారు. గ్రాడివిటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తాహసిల్దార్ ఆర్.వాసుదేవ రావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యం లక్ష్మి, పార్వతి, రమీజా, అమల, రజియా, వాణి, రామసుబ్బులు, అనిత, వైవి నారాయణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## సమస్యల పరిష్కరించాలని అంగన్వాడీ కార్యకర్తలు నిరసన

కనిగిరి, మేజర్న్యూస్: అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నల్ల రిబ్బన్లతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అంగన్వాడీ కార్యకర్తలకు వేతనాలు పెంచాలని,ఎఫ్ ఆర్ఎస్ రద్దు చెయ్యాలని, సంక్షేమ పథకాలు అమలు చెయ్యాలని, 5జి ట్యాబ్లు ఇవ్వాలని, అంగన్వాడీ సెంటర్లను బలోపేతం చెయ్యాలని గురువారం అంగన్వాడీ టీచర్లు ఆయాలు నల్ల రిబ్బలన్లతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సీడీపీఓ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించి సుగుణవతమ్మ హాస్పిటల్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీని ఉద్దేశించి జిల్లా నాయకులు పీసీ కేశవరావు మాట్లాడుతూ అంగన్వాడీ రాష్ట్ర నాయకత్వంతో చర్చలు నడిపి సమస్యలు పరిష్కారా నికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు సుజాత, రవికుమారి, రజిని, సీత, సౌందర్య, మనో రంజిత, మాధవి, కొండమ్మ, రాజేశ్వరి, అన్నపూర్ణ, మల్లేశ్వరి, సీఐటీయూ నాయకులు పి.నరేంద్ర, నెహమ్మత్, టోపీవలి తదితరులు పాల్గొన్నారు.

## 23న విస్తృతస్థాయి సమావేశం

కొండపి, మేజర్న్యూస్: కొండేపి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం మండల కమిటీ ఈనెల 23వ తేదీ శనివారం స్థానిక సీతారామ కళ్యాణ మండపంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి జోనల్ ఇంచార్జి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య విచ్చేయుచున్నారు. నియోజకవర్గం లోని అన్ని మండలాల నాయకులు అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన వలసిందిగా తెలియజేశారు.

## విద్యా వ్యాప్తికి చేయూతనిస్తున్న దాత అభినందనీయులు

భట్టిప్రోలు, మేజర్న్యూస్: విద్యాభివృద్ధికి సహకారం అందిస్తూ చేయూతనిస్తున్న దాత గాత్రం నారాయణ అభినందనీయులని మండల విద్యాశాఖ అధికారి నీలం దేవరాజ్ అన్నారు. మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని ఉర్దూ స్కూలు నందు గురువారం పాఠశాలలో ఉన్న విద్యార్థులకు స్టీలు ప్లేట్లు,స్టీల్ గ్లాసులను తెలుగుదేశం పార్టీ నాయకులు స్వీట్ షాపు అధిపతి గాత్రం నారాయణ అందించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈఓ చేతుల మీదుగా 32 మంది విద్యార్థులకు ప్లేట్లు,గ్లాసులను విద్యార్థులకు అందించారు. దేవరాజు మాట్లాడుతూ భట్టిప్రోలు గ్రామంలో పలు పాఠశాలలో పుస్తకాలు గతం లో అందించి విద్యుత్ తోడ్పాటునందిస్తు న్నా రని ఆయన నారాయణను అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ అల్తాఫ్ హుస్సేన్, ఉపాధ్యాయులు మామద్ ఆసీఫ్ అలీ, విద్యా కమిటీ చైర్మన్ రుస్తుం వలి భాషా బేగ్,దాతగాత్రం నారాయణ, గ్రామస్తులు అబ్దుల్ కలీం భాషా, మహమ్మద్ షంషీర్,తన్నీరు కోటయ్య,రవి విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## 28వ రోజు కామాక్షి అమ్మవారి శ్రావణ మాస పూజలు

భట్టిప్రోలు, మేజర్ న్యూస్: మండల కేంద్ర మైన భట్టిప్రోలులో శ్రావణమాసం పర్వదినాలను పురస్కరించుకొని 28వ రోజు గురువారం దర్శి మల్లికార్జున రావు-శశికళ దంపతులు శ్రీ రుక్మిణి,సత్యభామ సమేత వేణుగోపాలస్వామి దేవాలయంలో కొలువై ఉన్న రాజ్యలక్ష్మి అమ్మవారి సన్నిధిలో శుక్ర వారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బూర్లె అరుణకుమారి ఆధ్వర్యంలో కామాక్షి అమ్మవారి అర్చన మరియు పాదారవింద శతకము పారాయణ తదుపరి సత్సంగము నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ కుమారి మాట్లాడుతూ శ్రావణమాసం శుక్రవారం నాటితో సమాప్తం అవుతుందని. ఈ సంవత్సరం శ్రావణమాసం సందర్భంగా ఇంటింటా భక్తుల యొక్క సహకారంతో ఈరోజు వరకు విజయవంతంగా జరిగిందన్నారు. కామాక్షి అమ్మ అనుగ్రహం వలన మూగవాడు కూడా మాటలు మాట్లాడాడన్నారు. అమ్మవారిని 500 శ్లోకాలతో స్తుతించాడని,స్తుతించిన నోటితో నేను ఇతర విషయాలు మాట్లాడను అని తిరిగి తనని మూగవాడిగా చేయమని కోరడ ని పేర్కొన్నారు. ఆ భక్తుని కోరిక మేరకు మరల మూగవాడిగా మారిపోయి. ఆయనే మూగ శంకరులు కంచి పీఠాన్ని అనేక సంవత్సరాలు నిర్వహించారనీ అరుణకుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాటూరు స్వరూప, మాటూరు గృహలక్ష్మి, మద్దుల నలిని, ఎండురి సూర్యప్రభ, తూనుగుంట్ల లక్ష్మీపార్వతి, తూనుగుంట్ల ఝాన్సీరాణి,మానేపల్లి శైలజ కుమారి, తూనుగుంట్ల కన్యాకుమారి,కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.



## సిపిఐ రాష్ట్ర మహాసభలకు తరలిరండి

కనిగిరి, మేజర్న్యూస్: ప్రకాశం జిల్లా ఒంగోలు వేదికగా జరగబోయే సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కార్మిక, కర్షక వర్గాలు తరలి రావాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.రవీంద్ర బాబు పిలుపునిచ్చారు. ఈ మేరకు సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై రవీంద్రబాబు గురువారం కనిగిరిలోని దరిశి చెంచయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సిపిఐ స్థాపనకు వందేళ్లు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర మహాసభలు ప్రకాశం జిల్లాలో తొలిసారిగా నిర్వహించబోతున్నామని ఆయన తెలిపారు. ఈ చారిత్రక మహాసభలకు కార్మికులు, రైతులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ నెల 23న ఒంగోలు పట్టణంలో నిర్వహించబోయే బహిరంగ సభ, ర్యాలీని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పేదల పక్షాన నిలిచే పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జిపి రామారావు, నియోజకవర్గ సహాయ కార్యదర్శి పందిటి మోహన్, మండల సహాయ కార్యదర్శి గులాం హుస్సేన్, రైతు సంఘం నాయకులు గుజ్జుల బాలిరెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ కళ్యాణ్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.







## వినాయక చవితి ఉత్సవాల్లో నిబంధన పాటించాలి: డిఎస్పి ఈశ్వర్ యశ్వంత్

వెలిగండ్ల, మేజర్న్యూస్: వినాయక చవితి ఉత్సవాలలో నిర్వాహకులు నిబంధనల పాటిస్తూ ఉత్సాహపరితమైన వాతావరణంలో పండుగను చేసుకోవాలని కనిగిరి డిఎస్పి సాయి ఈశ్వర యశ్వంత్ కోరారు. గురువారం వెలిగండ్ల పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినాయక చవితి నిర్వాహకులు నిబంధనలు పాటిస్తూ డీజేను సౌండ్ను పెద్దగా పెట్టకుండా చూసుకోవాలని, ఫ్లెక్సీలలో వివాదపరితమైన రాతలు చిత్రాలు ఉండరాదని, రాత్రి వేళలో విగ్రహం వద్ద నిర్వాహకులే కాపల ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలని నిమజ్జనం రోజున అవాంఛనీయ సంఘటనలో జరగకుండా చూసుకోవలసిన బాధ్యత నిర్వాహకులపై ఉంటుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పామూరు సిఐ భీమా నాయక్, ఎస్సై కృష్ణ పావని సిబ్బంది పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలకు పోర్టల్ ద్వారా అనుమతులు సిఐ ఏ.సుబ్బరాజు



అద్దంకి, మేజర్న్యూస్:వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే ఔత్సాహికులు పోలీసు శాఖ రూపొందించిన గణేష్ ఉత్సవ్-2025 పోర్టల్ ద్వారా అనుమతులు పొందాలని సీఐ ఏ సుబ్బరాజు తెలిపారు. గురువారం సాయంత్రంఆయన పోలీస్ స్టేషన్ వద్ద విలేకరులతో మాట్లాడారు. విగ్రహ ఏర్పాటు చేసే నిర్వాహకులు ముందుగా కమిటీగా ఏర్పడాలన్నారు. మైకు అనుమతి, నిమజ్జనం జరిగే ప్రదేశం, తేదీ, ఊరేగింపు పూర్తి వివరాలు నమోదు చేయాలన్నారు. పూర్తి వివరాలు సమర్పించనట్లయితే అనుమతులను తిరస్కరించే అవకాశం ఉందన్నారు. పోలీసుశాఖ ద్వారా ఇచ్చే క్యూ ఆర్.కోడ్ పొందాల్సి ఉందన్నారు. వాటిని పందిళ్ల వద్ద ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి చోట సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని చెప్పారు. గతంలో మాదిరిగా మీసేవను సంప్రదించాల్సిన అవసరం లేదన్నారు. ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. నిమజ్జన రూట్ మ్యాప్ ప్రకారం వెళ్లాల్సి ఉందన్నారు. యాప్ పై అవగాహన లేని వారు నేరుగా పోలీస్టేషన్ వద్ద సంప్రదించాలన్నారు. అనుమతులకు అనుగుణంగా విగ్రహ ఏర్పాటు నిమజ్జనం జరగాలని సూచించారు. అందుకు భిన్నంగా ఎవరు వ్యవహరించిన తగిన చర్యలు తీసుకోబడతాయన్నారు.

# నూతన బార్ పాలసీపై అవగాహన సమావేశం



బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లా ప్రొహిబిషన్ , ఎక్సైజ్ అధికారి బి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎక్సైజ్ సీఐ పాలపర్తి గీతిక ఏ ఫోర్ షాపుల లైసెన్సీలకు, గీత కులస్తులకు, రిసార్ట్స్ యాజమాన్యం కు, బెల్లం వ్యాపారస్తులకు, పట్టణ ప్రజలకు నూతన మద్యం పాలసీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాపట్ల ప్రోహిబిషన్ %డ% ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల బాపట్ల మున్సిపాలిటీ కు 05 ఓపెన్ కేటగిరి బార్లు, 01 గీత కులాల సంబందిత బార్, అనగా మొత్తం 06 బార్లు మంజూరు కు అవకాశం ఉందన్నారు. నూతన బార్ పాలసీలో లైసెన్సీ ఫీజు ఏ 4 షాపుల లైసెన్సీ ఫీజుతో పోలిస్తే తక్కువ. ఓపెన్ కేటగిరి కింద మంజూరు చేయబడిన 05 బార్లకు లైసెన్సీ ఫీజు రూ.55,00,000 గా, అదేవిధంగా గీత కులాల సంబందిత బార్ యొక్క లైసెన్సీ ఫీజు రూ. 27,50,000 గా నిర్ధారించడమైనది. సదరు బార్ లకు కేటాయింపు పాత పద్దతిలోని వేలం ద్వారా కాకుండా, ఏ 4 షాపులకు జరిపిన విధంగా డ్రా ఆఫ్ లాట్స్ (లాటరీ పద్దతి) ద్వారా జరుపబడును. లాటరీ పద్దతిలో బార్ లు దక్కించుకున్నవారు, లైసెన్సీ ఫీజును ఒకేసారి కాకుండా 06 సమాన వాయిదాల ద్వారా చెల్లించుకొనుటకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించడం జరిగినది. రెస్టారెంట్ తప్పనిసరిగా కలిగి ఉండవలెనని నిబంధన సడలి ంచి, లాటరీ పద్దతిలో బార్ లు దక్కించుకున్నవారు 15 రోజుల లోపు రెస్టారెంట్ ఏర్పాటు చేసుకోవచ్చని, దీని ద్వారా కొత్త వ్యాపారులకు ప్రవేశ వ్యయం తగ్గుతుందని తెలిపారు. ప్రతి యొక్క బార్ కు కనీసం 04 అప్లికేషన్స్ వచ్చి ఉండవలెనని, అప్పుడే లాటరీ పద్దతిలో బార్ లు కేటాయించుటకు వీలు పడుతుందన్నారు. నూతన బార్ పాలసీ ద్వారా బార్ ల యొక్క టైమింగ్స్ అదనంగా 01 గంట పొడిగించి, ఉదయం 10 గం. నుండి రా. 12 గం. వరకు బార్ లు నడుపుకోనుటకు ప్రభుత్వం సడలింపు ఇచ్చిందన్నారు. సదరు డ్రా ఆఫ్ లాట్స్ (లాటరీ పద్దతి) నందు పాల్గొన దలచినవారు 05 లక్షల దరఖాస్తు ఫీజును ం రూ. 10,000 ప్రాసెస్సింగ్ ఫీజును ఆన్లైన్, ఆఫ్ లైన్ లేదా హైబ్రిడ్ పద్దతి ద్వారా చెల్లించవలసి ఉంటుంది. ఒక వ్యక్తికి దరఖాస్తులపై ఎటువంటి పరిమితి లేకుండా ఎన్ని అప్లికేషన్స్ అయిన పెట్టుకోవచ్చును. అప్లికేషన్స్ సమర్పించుటకు ఆఖరు తేదీ 26.08.2025 (సాయంత్రం 05 గం.ల లోపు) అని తెలిపి, అదే విధంగా బాపట్ల మున్సిపాలిటీ నందు ఇవ్వబడిన బార్ కు అప్లికేషన్స్ సమర్పించుటకు ఆఖరు తేదీ 29.08.2025 (సాయంత్రం 05 గం.ల లోపు) అని తెలిపినారు. కావున ఆసక్తి కలిగిన ప్రతి ఒక్కరు దరఖాస్తు ఫీజును చెల్లించి, డ్రా ఆఫ్ లాట్స్ (లాటరీ పద్దతి) లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ , ఎక్సైజ్ స్టేషన్ ఎస్ఐ ప్రభుదాస్, మౌనిక సిబ్బంది పాల్గొన్నారు.



## సహకార పరపతి సంఘం సభ్యులు ప్రమాణ స్వీకారం

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని టంగుటూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం త్రిసభ్య కమిటీ సభ్యులు గురువారం ప్రమాణస్వీకారం చేశారు. స్థానిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం వద్ద నూతనంగా నియమించబడిన పరపతి సంఘం అధ్యక్షులుగా మక్కిన హరిబాబు, సభ్యులుగా కోటపాటి వెంకటేశ్వర్లు, ఎర్ర మోతు సుధాకర్ బాబులను సొసైటీ కార్యదర్శి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కామని విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ బెల్లం జయంతి బాబు, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, పలువురు గ్రామ పెద్దలు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## పొగాకు రహిత విద్యా పాఠశాలల నిర్మూలన

టంగుటూరు, మేజర్‌న్యూస్: తూర్పు నాయుడుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కృషి ప్రతిభ గుర్తించి నేషనల్ టొబాకో కంట్రోలర్ ప్రోగ్రాం, విద్యాశాఖ పరిధిలోని పాఠశాలలో పొగాకు ఉత్పత్తులు వాడకం వలన జరిగే నష్టాలను గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్వి సుధారాణి, ఎన్ టీసీపీ వారు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చక్కటి ప్రతిభ కనపర్చి పొగాకు 8 రకాలు ఉత్పత్తుల నిర్మూలించాలని వాటి వల్ల కలిగే నష్టాలను గురించి పాఠశాల విద్యార్థులు వివరాలను చక్కగా వివరించారు 9 తరగతి విద్యార్థి జాహ్నవి 8 తరగతి శ్యామ్ విద్యార్థులు ప్రతిభను ప్రోత్సహిస్తూ(టిఓ ఎఫ్ ఈఐ) సంస్థ ద్వారా విద్యార్థులకు బ్యాగ్స్ బహుమతిని మండల విద్యాశాఖ అధికారి తన్నీరు మారుతి బాలాజీ చేతుల మీదగా విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు కే.మాధురి, నిర్మలాదేవి, సిబ్బంది పి.సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని కంభంలోని గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సృజన ఆత్మహత్యాయత్నం చేసుకుంది. పాఠశాల బాత్రూంలోనికి లైజర్ తాగింది. స్టడీ అవర్లో ప్రాజెక్ట్ వర్క్ విషయంలో బయాలజీ టీచర్ అందరి ముందు కొట్టడం వల్ల మనస్థాపం చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బాలికను కంభం ప్రభుత్వా వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్స అనంతరం మార్కాపురం హాస్పటల్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.



## గ్రామాలలో సర్వేలు పూర్తి చేయాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: గ్రామాలలో నిర్వహించే సర్వేలన్ని ఈ నెల ఆఖరికి కల్లా పూర్తి చేయాలని డి ఎల్ డి ఓ చెరుకూరి విజయలక్ష్మి అన్నారు. కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంను సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీఓ ఐనంపూడి శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ రజని,కార్యదర్శి వీరాస్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతుసంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ అనేక వ్యవసాయ పథకాలు అమలుచేస్తున్నట్లు ప్రజాప్రతినిధులు నాయకులు సిబ్బంది గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించాలని కనిగిరి ఇంచార్జి వ్యవసాయ సహాయ సంచాలకులు షేక్ జైనులబ్దిన్ అన్నారు.గురువారం మండల వ్యవసాయ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, వ్యవసాయ సిబ్బందికి వ్యవసాయ పథకాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకానికి ఆధార్ పట్టాదారు పుస్తకం రైతుసేవా కేంద్రంలో నమోదు చేయించుకోవాలని అదేవిధంగా రైతులు వేసిన పంటలకు ఈపంట నమోదు ఫసల్ భీమాకు ప్రీమియం చెల్లించి నమోదు చేసుకోవాలని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతుసంక్షేమం లక్ష్యంగా అన్నివసతులు కల్పిస్తున్నట్లు రైతులు ప్రభుత్వ పథకాలు ఉపయోగించుకునేలా అవగాహన కల్పించి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూడాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఏడిఏ జైనులబ్దిన్, ఎంపిఇఓ పావలి శ్రీనివాసులు, మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, మండల పీఏసిఎస్ అధ్యక్షుడు చెరుకుపల్లె వెంకటరెడ్డి, మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం, నాయకులు యన్.సి.మాలకొం డయ్య, బొబ్బూరి రమేష్, వెంకటాద్రి, సంగిశెట్టి శ్రీను, శేఖర్ పలువురు నాయకులు, రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



## సీనియర్ సహాయకుడికి సన్మానం

తర్లుపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు సీనియర్ సహాయకులుగా పనిచేస్తున్న సిహెచ్ కోటేశ్వర్ రెడ్డి ఈనెల ఆగస్టు 15న ఉత్తమ సహాయకులుగా అవార్డు పొందిన సందర్భంగా వారిని ఇంచార్జి ఎంపీడీవో బుర్రి చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో గురువారం ఎంపీడీవో కార్యాలయంలో పూలమాలలతో దుశ్యాలతో ఘనంగా సన్మానించి అనంతరం మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఎంపిడిఓ చంద్రశేఖర రావు మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి తన విధుల పట్ల సక్రమంగావిధులునిర్వహించినట్లయితే ఇలాంటి అవకాశాలు ఎవరికైనా దక్కుతా అన్నారు ఈ సందర్భంగా సన్మాన గ్రహీత సిహెచ్ కోటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నాపై ఇంత ప్రేమ చూపిన కార్యాలయ సిబ్బందికి, పంచాయతీ కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు బోర్డు అనుమతి మేరకే పొగాకు సాగు చేయాలి



టంగుటూరు, మేజర్‌న్యూస్: పొగాకు బోర్డు అనుమతి మేరకే 2025- 26వ పంట కాలానికి పొగాకు రైతులు పొగాకు సాగు చేయాలని పొగాకు బోర్డు ప్రాంతీయ మేనేజర్ శీలం రామారావు పేర్కొన్నారు. టంగుటూరు లోని పొగాకు వేలం కేంద్రాన్ని గురువారం ఆయన సందర్శించి పొగాకు వేలం జరిగినబెళ్ళను వాటి ధరలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో సమావేశమై మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న మార్కెట్ దృష్ట్యా రైతులందరూ మార్కెట్ కు అనుగుణంగా బేళ్లు తీసుకురావాలని తెలిపారు.బేళ్లు అమ్మకానికి తెచ్చేటప్పుడు తేమ, వేడి లాంటివి లేకుండా చూసుకోవాలని తెలిపారు. గురువారం వేలం కేంద్రమునకు జరుగుమల్లి మండలం కమ్మవారిపాలెం, కట్టుబడి వారి పాలెం గ్రామాలకు చెందిన రైతులు 841 పొగాకు బేళ్లను వేల మనకు తీసుకొని రాగా అందులో611 పొగాకు బెల్లు అమ్మకాలు జరిగినట్లు వేలం నిర్వహణ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. అత్యధిక రేటురూ, 287లు కాగా అత్యల్ప రేటు రూ 140లు ధర పలికింది.

## గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరి: ఎస్సై రమేష్



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: రానున్న వినాయక చవితి పం డుగను దృష్టిలో పెట్టుకుని వినాయక ఉత్సవ మండప నిర్వాహకులు ముందుగా పోలీస్,అగ్నిమాపక శాఖ, విద్యుత్ శాఖల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని మండల ఎస్సై రమేష్ సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ రూపొందించిన స్తుఖఅవంష్ట్రబ్ఝుజ.అవ్ వెబ్‌సైట్‌ను ఏపీ వ్యాప్తంగా అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు.వినాయక ఉత్సవ మండప నిర్వాహకులు ఆన్‌లైన్‌లో తమ వివరాలను నమోదు చేసుకుని నిరభ్యంతర పత్రం పొందవచ్చని సూచించారు. మండప నిర్వాహకులు అనుమతుల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ ముఖ్యాధికారి మండపాలు ఏర్పాటు చేసే ప్రాంతాలను పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా ఉన్న వినాయక ఉత్సవ మండపాలకు క్యూఆర్ కోడ్‌తో కూడినా నిరభ్యంతర పత్రం జారీ చేస్తారని వివరించారు. బహిరంగ ప్రదేశాల్లో ఏర్పాటు చేసే వినాయక ఉత్సవ మండపాలకు మాత్రమే ఈ అనుమతులు అవసరమని వెల్లడించారు. ఈ సేవలు పూర్తిగా ఉచితమని ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.

## దివ్యాంగ పిల్లలకు ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరం

కొండేపి, మేజర్‌న్యూస్: ప్రభుత్వపాఠశాలల్లో చదువుచున్న దివ్యాంగులు ప్రత్యేక అవసరాల గల పిల్లలకు నియోజకవర్గం స్థాయిలో కొండపి శింగరాయకొండ టంగుటూరు, పొన్నలూరు మర్రిపూడి జరుగుమల్లి మండలాల విద్యాశాఖ సమగ్ర శిక్ష వారి అధ్వర్యంలో కొండేపిలోని ప్రభుత్వ హైస్కూల్ నందు 6-18 సంవత్సరాలు వయసు గల దివ్యాంగ పిల్లలకు ఉచిత ఉపకారణాల కొరకు నిర్ధారణ శిబిరం నిర్వహించబడుతున్నదని మండల విద్యాశాఖ అధికారిణి కె.సురేఖ తెలియజేశారు. అర్హత గల పిల్లలు శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు సంబంధిత ధ్రువపత్రాలతో రావలసిందిగా వారు తెలియజేసారు కావలసిన పత్రాలు రెండు ఫోటోలు ఆధార్ కార్డ్ సదరం సర్టిఫికేట్ యు.డి.ఐ.డి కార్డ్ రేషన్ కార్డు, క్యాస్ట్ సర్టిఫికెట్, ఆదాయం సర్టిఫికెట్‌తో రావాల్సిందిగా తెలియజేశారు.







# మోసం మీదో... మాదో తేల్చుకుందాం

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: తెదేపాలో కష్టపడిన కార్యకర్తలకు తగినగుర్తింపు ఉంటుందని, ముటుకుల సహకార సంఘం అధ్యక్ష పదవి పాపులూరి యోగేశ్వరావుకి ఇవ్వడమే అందుకు నిదర్శనమని యర్రగొండపాలెం టీడీపీ ఇంచార్జీ గూడూరి ఎరీక్షన్ బాబు పేర్కొన్నారు. గురువారం ముటుకుల సహకార సొసైటీ అధ్యక్షుడు పాపులూరి యోగేశ్వరావు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ గూడూరి ఎరీక్షన్ బాబు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఐటి వరం నుంచి మానేపల్లి వరకు ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్ అధ్యక్షత వహించారు. యర్రగొండపాలెం ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు.అనంతరం అధ్యక్షుడు యోగేశ్వర రావు,డైరెక్టర్లు అచ్చయ్య, వెంకటేశ్వర్లు తో ప్రమాణ స్వీకారం చేపించి వారిని సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పుల్లలచెరువు మండలం సాగర్ కాలువ కట్టపై 30 ఏళ్ల రాజకీయంలో ఎవరు చేయలేని అభివృద్ధి తెలుగుదేశం పార్టీ చేసి కట్టపైయున్న కంప చట్టం తొలగించి ప్రజలు రాకపోకలను సులువు చేశారు. అలాగే ఐటివరం మానేపల్లి అయ్యగానిపల్లె గ్రామాలకు రోడ్లు వేయించిన ప్రజా నాయకుడు ఎలక్షన్ బాబు అని వారు అభివర్ణించారు. కోటమి ప్రభుత్వం ఏర్పాటైన ఒక సంవత్సరములోనే ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చిన ఘనత ఒక కూటమి ప్రభుత్వానికే చెందుతున్న అన్నారు. ఒక పుల్లలచెరువు మండలంలోని 260 కోట్లతో అభివృద్ధి పనులు చేశారని ఒక్క ఐటివరం లోనే కోటి 40 లక్షలతో సిమెంట్ రోడ్లు వేయించిన మనసున్న నాయకుడు ఎలక్షన్ బాబు అని కొనియాడారు. గత ప్రభుత్వం అమ్మ ఒడిని పథకం తీసుకొచ్చి ఇద్దరు పిల్లలకి ఇస్తామని ఒక్కరికే వేసిన అబద్ధపు పార్టీ మీది కాదా అని ఎద్దేవ చేశారు.

**ఎవరిది మోసం... ?**

కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేయడమా మోసమా... ప్రజల్ని మోసం చేసింది ఎవరు... మీరు కాదా.. 2019 ఎలక్షన్లలో రాష్ట్ర ప్రజలకు అబద్ధ హామీలు ఇచ్చి ఐదు సంవత్సరాలు అధికారంలో ఉండి ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. ఎలక్షన్ బాబుని విమర్శించే స్థాయి మీకు ఎక్కడుంది అని అడిగారు. గ్రామ సర్పంచి స్థాయి నుంచి రాష్ట్ర లిప్ క్యాప్ చైర్మన్ స్థాయి వరకు ఎదిగిన గొప్ప నాయకుడు గూడూరి ఎలక్షన్ బాబు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ చేకూరి సుబ్బారావు, ఎంపీపీ కందుల వెంకటయ్య, మండల నాయకులు శనగా నారాయణరెడ్డి, బోగోలు వెంకట సుబ్బారెడ్డి, కాకర్ల కోటయ్య, పోట్ల గోవిందు సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## భూ సమస్యల పరిష్కారానికై గ్రామసభ

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలోని మోటుపల్లి గ్రామ సచివాలయంలో బుధవారం రీ సర్వే అభ్యంతరాలపై గ్రామసభ నిర్వహించి రైతుల నుంచి రొండు దరఖాస్తులను స్వీకరించామని తహశీల్దార్ జె.ప్రభాకరరావు తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ జె.ప్రభాకరరావు మాట్లాడుతూ గ్రామంలో రైతులకు ఎటువంటి భూసమస్యలు లేకుండా పరిష్కరించాలనే ధ్యేయంతో ఈ రీ సర్వే గ్రామసభ నిర్వహిస్తున్నట్లు అన్నారు. గ్రామాల్లో రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భూ సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. గ్రామసభల్లో అందిన అర్జీల సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జె.ప్రభాకరరావు, సర్వ డిటి సుజాత, ఆర్ఐ దానియేలు, విఅర్ఓ నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఏపీవో అవార్డు అందుకున్న వాసంతికి సత్కారం

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లాస్థాయిలో మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియా, జిల్లా ఎన్ఆర్ఇజిఎస్ పిడి జోసఫ్ కుమార్ నుండి సంత నూతలపాడు మండల ఎన్ఆర్ఈజీఎస్.ఏపీవో. కె. వాసంతి ఉత్తమ ఏపీవో అవార్డు అందుకున్నందుకు గాను గురువారం సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఉత్తమ ఏపీవో అవార్డు గ్రహీత వాసంతిని సంతనూతలపాడు ఎంపీడీవో. డి.సురేష్ బాబు తదితరులు సత్కరించారు. ఉత్తమ అవార్డు గ్రహీత వాసంతిని ఎంపీడీవో సురేష్ బాబు ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో శారద, మండల ఎన్ఆర్ఈజీఎస్. టెక్నికల్ అసిస్టెంట్లు జిలాని, పిచ్చయ్య, కళ్యాణ్ కుమార్, విజయ్ చంద్ర, సి ఓ లు. సునీత, విజయలక్ష్మి, మండల పరిషత్ కార్యాలయ ప్రతినిధులు బాలకృష్ణ, బాషా, శకుంతల, ఎన్ఆర్ఈజీఎస్, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నాగమ్మకి ఆదిమూలపు ఘన నివాళి

కొండేపి, మేజర్‌న్యూస్: మండలంలోని ముప్పవరం గ్రామానికి చెందిన ఎంపిటిసి సుబ్బారావు మేనత్త కీ.శే. నాగమ్మ బుధవారం మృతి చెందగా సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు వైయస్ఆర్ సీపీ పిఎసి సభ్యులు కొండేపి నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ ఆదిమూలపు సురేష్ ప్రకాశం జిల్లా మాజీ పీడీడీసీ బ్యాంక్ చైర్మన్ డాక్టర్.మాదాసి వెంకయ్య నాగమ్మ భౌతికాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మిట్ట పాలెం గ్రామం ఉపసర్పంచ్ మండవ మాలకొండయ్య, మండల పార్టీ అధ్యక్షులు కొండేపి నియోజకవర్గం అనుబంధ విభాగ అధ్యక్షులు, మండల అనుబంధ విభాగ అధ్యక్షులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సానికొమ్ము వెంకటేశ్వర్లు దశదినకర్మలో ఎస్.టి.ఆర్

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సీతారాంపురం (తురకపల్లి ) గ్రామానికి చెందిన కీర్తిశేషులు సాని కొమ్ము వెంకటేశ్వర్లు దశదినకర్మలో పాల్గొన్న మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు గాయం రామిరెడ్డి చీకటి వెంకటసుబ్బయ్య సూరపు రెడ్డి రామలింగారెడ్డి గాయం సుబ్బారెడ్డి సీతారాంపురం గ్రామ పార్టీ అధ్యక్షులు సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి, మండల రైతు అధ్యక్షులు కందుల వెంకట సుబ్బారెడ్డి, షేక్ జిలాని, తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడి వర్కర్స్ నల్లబ్యాడ్జీలతో నిరసన



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో సంత నూతలపాడు రెవెన్యూ కార్యాలయం వద్ద తమ తమ సమస్యలు పరిష్కరించాలి కోరుతూ గురువారంనాడు అంగన్వాడి వర్కర్స్ నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బంకా సుబ్బారావు పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడీలతో ప్రభుత్వ పథకాలు అన్నింటిలో పనిచేయించుకుం టున్నారని దీనివల్ల పని భారం పెరిగిందని, దాని కనుగుణంగా వేతనాలు పెంచలేదని పేర్కొన్నారు., కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి వేతనాలను పెంచాలని సుబ్బారావు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మద్దిపాడు ప్రాజెక్టు కార్యదర్శి ఎన్.ధనలక్ష్మి, సంఘ నాయకులు ఎం .నాగేంద్రం, రాధిక, పద్మ, అంజమ్మ , రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను సన్మానించిన టిడిపి నాయకులు



ముండ్లమూరి, మేజర్‌న్యూస్: మండల తహసిల్దార్ ను. మండల టిడిపి నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. మండల తహసీల్దార్ లక్ష్మీనారాయణ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ తహసీల్దార్ అవార్డున అందుకు న్నారు. అందులో భాగంగా టిడిపి నాయకులు బేతపూడి రామారావు, సోమేపల్లి సుబ్బారావు, బోడపాటి చిన్న వెంకటరావు కుమ్మెత పేరారెడ్డి రెడ్డి, మాలపాటి వెంకట్రావు తాసిల్దార్ ను పూల మాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తో పాటు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మైక్రో ఫైనాన్స్ సంస్థల నుంచి బాధితులను రక్షించండి



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె పట్టణంలో అధిక వడ్డీలు కట్టాలని వేధింపులు గురిచేస్తున్న మైక్రోఫైనాన్స్ సంస్థ ఐ ఐ హెచ్ ఎఫ్ ఎల్ నుండి బాధితులకు రక్షణ కల్పించాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ కోరారు. గురువారం మైక్రో ఫైనాన్స్ సంస్థల నుంచి బాధ్యతలు రక్షించాలని స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద ఐద్వా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం లోని డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మణి లాల్ మాట్లాడుతూ పేదలకు ఇళ్ల పట్టాల మీద లోన్ ఇస్తామని ముందుగా నమ్మించి ఏజెంట్ల ద్వారా తక్కువ వడ్డీ అని ఇంగ్లీషులో ఉన్న లోన్ అగ్రిమెంట్ లో సంతకాలు పెట్టించుకున్నారు. లోనుకు సంబంధించి ఎటువంటి డాక్యుమెంట్ లోన్ తీసుకొన్నవాళ్లకి ఇవ్వ ఇవ్వకుండా ఇబ్బందులు గురిచేస్తూ ,ప్రభుత్వం ఇళ్ల స్థలాల కోసం ఇచ్చిన ఒరిజినల్ ఇంటి పట్టా,బ్యాంక్ అకౌంట్ కాళీ చెక్స్ తీసుకొని వాళ్ల దగ్గర పెట్టుకుని బెదిరిస్తున్నారని ఆరోపించారు.



## చిన్నారుల హుండీ.. సిపిఐ మహాసభలకు మద్దతు

పామూరు, మేజర్‌న్యూస్: సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలు జయప్రదం కావాలని చిన్నారులు కూడా తమ వంతు సాయం అందించారు. భోగ్యం మహేష్ కుమార్తెలు లాలిత్య, మోగ్నా తాము పొదుపు చేసిన డబ్బులతో నింపిన హుండీని గురువారం స్థానిక గుజ్జల ఎల్లమందరెడ్డి కార్యాలయంలో సిపిఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ చిన్న వయసులోనే పెద్ద మనసుతో పార్టీ మహాసభల విజయానికి హుండీ ఇవ్వడం ప్రశంసనీయం అన్నారు. చిన్నారుల ఆలోచన మరెందరికి ఆదర్శం కావాలి అని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సయ్యద్ మౌలాలి, మండల సహాయక కార్యదర్శి పాలపర్తి మస్తాన్ రావు, నియోజకవర్గ సహాయ కార్యదర్శి వజ్రాల సుబ్బారావు, రఘునాథ రెడ్డి, ప్రసాద్, వెంకట్ రెడ్డి, దేవకుమార్, మహేష్, సురేష్ పాల్గొన్నారు.

## ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టిన సానికొమ్ము సత్యం



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తాళ్లూరు ఎంపీడీఓగా సానికొమ్ము సత్యం గురువారం బాధ్యతలు చేపట్టారు. తాళ్లూరు ఇన్చార్జి ఎంపీడీఓ దార హనుమంత రావు సెలవులపై వెళ్లటంతో సానికొమ్ము సత్యంకు ఎంపీడీఓ (ఎఫ్ఏసీ) బాధ్యతలు అప్పగించారు. గత టిడిపి ప్రభుత్వం కూడ సానికొమ్ము ఎఫ్ ఏసీ ఎంపీడీఓగా పనిచేశారు. అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయతో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు ముందుకు తీసుకువెళ్తానని ఎంపీడీఓ ఈ సందర్భంగా అన్నారు.

సూర్య
www.suryaa.com

PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# దివ్యాంగులపై రాష్ట్ర ప్రభుత్వానికి వివక్ష తగదు

**– రాష్ట్ర వ్యాప్తంగా తొలగించిన దివ్యాంగుల పెన్షన్లను పునర్దించాలని టవర్ ఎక్కిన చల్ల రామయ్య**



బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగుల పెన్షన్లను తొలగించడం ను నిరసిస్తూ టవర్ ఎక్కిన బాపట్ల వైఎస్ఆర్సిపి దివ్యాంగుల విభాగపు అధ్యక్షుడు, మరియు సంచార జాతుల హక్కుల పోరాట రాష్ట్ర నాయకులు చల్ల రామయ్య. గురువారం తెల్లవారుజామున ఎవరు ఊహించనీ రీతిగా చల్ల రామయ్య బాపట్ల తాసిల్దార్ కార్యాలయం ఎదురు ఉన్న ఎయిర్టెల్ టవర్‌ను ఎక్కి రాష్ట్ర ప్రభుత్వ దివ్యాంగుల పెన్షన్లను పునర్దించాలని డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టాడు. ఆ సమయంలో ఎవరికి తెలియకపోవడంతో మూడు గంటల పాటు నినాదాలు తెలియపరుస్తూ, దివ్యాంగులకు న్యాయం చేయాల్సినదిగా జిల్లా కలెక్టర్ ను కోరారు. దాదాపు 5:30 గంటల నుండి 8 గంటల వరకు ఏ ఒక్క ప్రభుత్వ అధికారి రాకపోవడంతో ఫంక్షన్లను తొలగింపుకు గురైన దివ్యాంగులు రామయ్యకు మద్దతుగా నిరసనను చేపట్టారు. టవర్ పై నుండి చల్ల రామయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 1,35వేల మంది దివ్యాంగులకు సచివాలయం నుండి పెన్షన్లను తొలగిస్తున్నట్టు వచ్చిన నోటీసులను గురించి మీడియాతో మాట్లాడారు. అలాగే బాపట్ల జిల్లాలో 3,829 మంది దివ్యాంగున పెన్షనదారులు అన్న అర్హతకు గురి అయ్యారని పేర్కొన్నారు. 17 ఏళ్ల యువకుడు మంచం లోనే ఉంటూ పించన్ పొందుకుంటుంటే ఆ వ్యక్తి పింఛన్కు అనహరుడు అని ఏ విధంగా నోటీసులు ఇస్తారని రామయ్య రాష్ట్ర ప్రభుత్వ తీరుపై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తొలగించిన పింఛన్లు అన్నిటిని కూడా తిరిగి పునర్దించాలని డిమాండ్ చేశాడు. జిల్లా కలెక్టర్ జే.వెంకటమురళి చరవాణి ద్వారా చల్లారామయ్యతో మాట్లాడి ప్రభుత్వానికి చల్ల రామయ్య నివేదికను పంపిస్తానని, 100% దివ్యాంగులకు న్యాయం జరిగేలా సహకరిస్తామని హామీ ఇచ్చినట్లు రామయ్య మీడియాకు తెలియజేశారు. ఉత్కంఠ పరిస్థితులలో ఆర్డీవో గ్లోరియా, తాసిల్దార్ సలీమా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, డి.ఎస్.పి రామాంజనేయులు, సీఐ ఆర్ రాంబాబు లు చల్ల రామయ్యతో చర్చించి నిరసనను విరమింప చేశారు. చల్ల రామయ్య టవర్ ఎక్కిన విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి శ్రేణులు పెద్ద సంఖ్యలో సంఘటన స్థలానికి చేరుకున్న సమయంలో పోలీసులకు పార్టీ శ్రేణులకు మధ్య కొద్దిపాటి తోపులాట జరిగింది. అనంతరం వైఎస్ఆర్సిపి బాపట్ల జిల్లా అధ్యక్షులు మెరుగు నాగార్జున విచ్చేసి, చల్ల రామయ్యతో చర్చించి, దివ్యాంగుల పక్షాన వైఎస్ఆర్సిపి అండగా నిలబడి పోరాటం చేస్తుందని హామీ ఇచ్చిన అనంతరం చల్ల రామయ్య టవరు అతి కష్టం మీద దిగి రావడంతో అధికారులు నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, వైఎస్ఆర్సిపి శ్రేణులు ఊపిరి పీల్చుకున్నారు. టవర్ దిగిన తరువాత చల్ల రామయ్య మీడియాతో మాట్లాడుతూ, సహకరించిన మీడియా మిత్రులందరూ కూడా దివ్యాంగుల అందరు తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. అదేవిధంగా దివ్యాంగులకు న్యాయం చేయాలని ప్రభుత్వాధికారులను కోరుతున్నామన్నారు. అలాగే ఆర్డీవో గ్లోరియా మాట్లాడుతూ, చల్ల రామయ్య ఏ విధమైన అంశాలతో నిరసనను తెలియపరిచాడు వాటన్నిటిని పరిష్కరించేందుకు ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. సహకరించిన దివ్యాంగులకు పోలీస్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## చవితి పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి: సిఐ



పొదిలి, మేజర్‌న్యూస్:వినాయక చవితి పండుగను వివాదాలకు దూరంగా ప్రశాంత వాతావరణంలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సిఐ టి.వెంకటేశ్వర్లు కోరారు. ఈ నెల 27వ తేదీ నుండి ప్రారంభం కానున్న వినాయక చవితి వేడుకల నేపథ్యంలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వారు పాటించాల్సిన నియమ నిబంధనలపై గురువారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఆయన వివరించారు. వినాయక చవితి వేడుకల్లో భాగంగా మండపాలు ఏర్పాటు చేయదలుచుకునేవారు తప్పనిసరిగా పోలీసు శాఖ నుండి అనుమతి తీసుకోవాలని కోరారు. గణేష్ మండపాలు ఏర్పాటు చేయదలచిన వారు కమిటీ సభ్యుల వివరాలు, మండపం ఏర్పాటు చేయు ప్రదేశము, విగ్రహం ఎత్తు, మండపం ఎత్తు, విగ్రహ ప్రతిష్ట ఏ రోజు జరుగుతుంది, ఎక్కడ ఏ ప్రాంతంలో ఏ సమయంలో నిమర్జన చేస్తారు వంటి వివరాలు నమోదు చేసి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అనుమతులు పొందేందుకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. గణేష్ మండపాలు వద్ద అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుంటే అట్టి వారిపై బైండోవర్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాలలో అనుమతి లేకుండా వినాయక మండపాలు ఏర్పాటు చేయవద్దని సూచించారు. వినాయక చవితి వేడుకలు శాంతియుత వాతావరణంలో నిబంధనలకు లోబడి ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. సమావేశంలో ఎస్సై వి.వేమన పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి : కిరణ్‌కుమార్‌రెడ్డి

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్‌రెడ్డి అన్నారు. నగరంలోని పాత రిమ్స్‌లో ప్రభుత్వ సముదాయంని డిపిహెచ్ ల్యాబ్ కార్యాలయంలో ‘రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం’ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి రంగారెడ్డి, ఉపాధ్యక్షులు రాంభూపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మోటా శ్రీనివాసరావు, యేసు రత్నం మహిళా విభాగం అధ్యక్షురాలు రజిత మానసలతో పాటు డిపిహెచ్, ల్యాబ్ ఉద్యోగులు వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్ రెడ్డి, గోవిందరావు, పవన్, మోహన్, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.





## పంటలు పండించే పద్ధతులపై అవగాహన: డాక్టర్ రమేష్

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పెద ఉల్లగళ్ళు గ్రామంలో అద్దంకి వారి సౌజన్యంతో గ్రామ సర్పంచ్ జే.నాగేంద్రం అధ్యక్షతన వర్షాధారంగా పంటలు పండించే పద్ధతులపై రైతులకు అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రమేష్ మాట్లాడుతూ ప్రస్తుతం సాగు చేస్తున్న వరి, కంది పంటలలో వివిధ యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ అతని గురించి వివరించారు. మండల వ్యవసాయాదికారి ఎ.తిరుమలరావు వ్యవసాయ శాఖ నందు అమలులో ఉన్న పధకాలు, విత్తన సరఫరా, క్రాప్ ఇన్సూరెన్స్, పంట నమోదు, అన్నదాత సుఖీభవ, పి.యమ్. కిసాన్ మొదలైన అంశాల గురించి వివరించారు. ఆత్మ బిటియం రామిరెడ్డి ఆత్మ పథకాలు రైతులకు ఇవ్వాల్సిన శిక్షణ కార్యక్రమాలు ప్రదర్శన క్షేత్రాలు గురించి తెలిపారు. అనంతరం వివిధ పంటలలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులు గురించిన కరదీపికలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్త మానస ,గ్రామ వ్యవసాయ సహాయకులు క్రాంతి రత్న, తిప్పస్వామి బాజీ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.




## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చీమకుర్తిలో నిరసన ప్రదర్శన

చీమకుర్తి, మేజర్‌న్యూస్: అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలనీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని కోరుతూ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీల సమస్యల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం వైఖరిని నిరసనగా దేశవ్యాప్త యూనియన్ పిలుపులో భాగంగా బ్లాక్ డే పాటిస్తూ అంగన్వాడీలు నల్ల రిబ్బెనలతో చీమకుర్తి తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీలకు 2014 నుండి ఇంతవరకు వేతనాలు పెంచలేదని రాష్ట్ర ప్రభుత్వం 2019 నుండి ఇప్పటి వరకు పెంచలేదని 2024లో 42 రోజులు సమ్మె చేసి సందర్భంగా వేతనాలు పెంచుతామని మినిట్సు ఇచ్చారు కానీ రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంపుదల గురించి పట్టించుకోకుండా,పని భారం పెంచారని విమర్శించారు.పోషణ ట్రాకర్ తో ఇబ్బందిగా ఉంది సరైన సిగ్నల్స్ లేక, ఫోనులు పనిచేయక అంగన్వాడీల ఇబ్బందులు పడతా ఉన్నారని వెంటనే నాణ్యమైన ఫోన్లు, 5జి నెట్ ఇవ్వాలని, వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం అనంతరం డిప్యూటీ తాహసిల్దార్‌కి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్‌అండ్ హెల్పర్ యూనియన్ మండల నాయకులు విజయ, మాధవి శారద మస్తానమ్మ నాగరత్నం,శారమ్మ,రేవతి సిఐటియూ మండల నాయకులు శీలం ఆదినారాయణ, అంగన్వాడీ వర్కర్స్ పాల్గొన్నారు.

## వైద్యశాల అభివృద్ధికి చేయూతనిచ్చిన తేలప్రోలు రమేష్



సంతమాగులూరు మేజర్‌న్యూస్: సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తేలప్రోలు రమేష్ బాబు తన దాతృత్వాన్ని చాటుకున్నారు స్థానిక సంతమాగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు లక్ష యాభై వేల చెక్కును వైద్యాధికారులకు ఆయన గురువారం అందజేశారు వైద్యశాలకు వచ్చే రోగులకు మౌనిక సదుపాయాలు కల్పించేందుకు చెక్కును అందజేసినట్లు రమేష్ బాబు తెలిపారు పీహెచ్సీ అభివృద్ధికి సహకరించిన రమేష్ బాబును వైద్యాధికారులు నిర్మల్ కుమార్ సాహిత్య తదితరులు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి సీనియర్ నాయకులు చేవూరి వాసు రెడ్డి అట్లా పెద్ద వెంకటరెడ్డి వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు

## విద్యార్థులకు హెచ్ఐవిపై అవగాహన



చీమకుర్తి, మేజర్‌న్యూస్: స్వచ్ఛంద సేవ సంస్థ సినార్డ్ వారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారి సహకారంతో గురువారం చీమకుర్తి గవర్నమెంట్ హై స్కూల్ నందు విద్యార్థులకు హెచ్ఐవి మీద అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సినార్డ్ ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ హెచ్ఐవి వచ్చే మార్గాలు మరియు వాటి పట్ల అపోహల గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో భాగంగా గవర్నమెంట్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు గారు మరియు ఉపాధ్యాయులు సినార్డ్ స్టాఫ్ అయినటువంటి ప్రసన్న, డేవిడ్, సురేష్, హనుమంతు పాల్గొనడం జరిగింది